




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States








సంపుటి : 23 | సంచిక : 279 | ది. 14-1-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# పండుగ పూటా ప్రజాసేవలోనే

**● సంక్రాంతి వేడుకలకు కుటుంబ సమేతంగా సొంతూరుకి సీఎం ● క్షణం తీరిక లేకుండా అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలకు హాజరు ● సీసీ రోడ్లు, పాఠశాల భవనాలు, విద్యుత్ సబ్ స్టేషన్‌ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సీఎం ● మహిళల స్వయం ఉపాధికి ఈ-ఆటోలు అందజేత ● అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల మానసిక వికాసానికి కేర్ అండ్ గ్రో సంస్థతో ఒప్పందం**







**నారావారిపల్లె, జనవరి 13 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండుగకు కుటుంబ సమేతంగా స్వగ్రామం నారావారిపల్లె వెళ్లిన సీఎం చంద్ర బాబు అక్కడా తీరిక లేకుండా ప్రజాసేవా కార్యక్రమాల్లో నిమగ్నమ య్యారు. సాధారణ రోజుల్లో పాలన వ్యవహారాల్లో బిజీబిజీగా ఉండే సీఎం చంద్రబాబు పండుగ పూట కూడా ఏమాత్రం విశ్రాంతి లేకుండా గడిపారు. ఉదయం స్థానిక నేతలతో కలిసి సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం సొంతగ్రామం నుంచి చంద్రగిరి మండలంలోని వివిధ గ్రామాలకు అవసరమైన రోడ్లు, విద్యుత్ కేంద్రాలు, పాఠశాల భవనాలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.

**నాణ్యమైన నిత్యవసరాలకై ఒప్పందం..** మహిళా సంఘాలకు చౌకైన, నాణ్యమైన నిత్యావసర సరుకులు అందజేసేందుకు ఈజీ మార్ట్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ఈజీ మార్ట్ ద్వారా పలువురు మహిళలు అవగాహన కలిగేలా ఆన్లైన్‌లో నిత్యవసర సరుకులు కొనుగోలు చేశారు. మొత్తం ఎన్ని మార్టులు ఉన్నాయని మార్ట్ ప్రతినిధులను సీఎం ప్రశ్నించగా.. ప్రస్తుతానికి కుప్పంలో ఈజీ మార్ట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, త్వరలో తిరుపతి జిల్లా అంతటా మార్టుల ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన 15 మంది మహిళలకు స్వయంఉపాధి నిమిత్తం సబ్సిడీతో ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ చేశారు. ఈ-ఆటోల ద్వారా నెలకు ఆయిల్ రూపంలో రూ.12 వేల వరకూ ఆదా అవుతుందని సీఎంకు అధికారులు వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లల్లో 100 శాతం శారీరక, మానసిక, ప్రవర్తనా సంసిద్ధత తీసుకొచ్చేందుకు కేర్ అండ్ గ్రో సంస్థతోనూ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా నారావారిపల్లె పరిధిలోని 8 అంగన్వాడీ కేంద్రాల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని కుప్పంలో ప్రారంభించగా తల్లులు, అంగన్వాడీ టీచర్లు సంతృప్తిగా ఉన్నారని, చిన్నారులు కూడా యాక్టివ్‌గా వున్నారని సీఎం అన్నారు.

**అభివృద్ధి పనులకు శ్రీకారం..** సొంతూరు నారావారిపల్లె నుంచే పలు అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. చంద్రగిరి మండలంలోని రంగంపేటలో రూ.1.10 కోట్లతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, రూ.3.2కోట్లతో కందులవారిపల్లి, చిన్నరామాపురం, ఎ.రంగంపేట గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నారావారిపల్లెలో రూ. 4.27 కోట్లతో విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. సోలార్ రూఫ్‌టాప్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారా.., పాలసీపై పూర్తి అవగాహనతో ఉన్నారా అని అధికారులను ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం రాయితీతో సోలార్ ఏర్పాటు చేసుకునేందుకు రాయితీ కల్పిస్తున్నామన్నారు. ఇతరులకు కూడా 2 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడానికి రూ. 60 వేలు రాయితీ అందుతుందని, వెచ్చించిన మిగతా మొత్తాన్ని గ్రిడ్‌కు విద్యుత్ అందించడం ద్వారా ఐదారేళ్లలో తీర్చుకోవచ్చున్నారు. ఇచ్చిన పాలసీ అందరూ అర్థం చేసుకోవాలన్నారు.

## రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు



**అమరావతి,జనవరి 13 (వార్తాప్రభ) :** మకర సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు నా శుభాకాంక్షలు. తెలుగు వారికి విశిష్టమైన ఈ సంక్రాంతి పండుగ మీ జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పాడి పంటలతో విరాజిల్లే పల్లె సీమలు మరింత కళకళలాడాలని, ఆధుని కతను సంతరించుకున్నా మరచిపోని మన సాంప్రదాయాలను ఒడిసిపట్టాలని ఆకాంక్షిస్తున్నాను. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే ఈరోజు శాస్త్రపరంగా అన్ని విధాలుగా ప్రాముఖ్యత కలిగినది. అందుకే మన పెద్దలు చెప్పిన సాంప్రదాయాలను పాటిస్తూ సంక్రాంతిని మరింత ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ మరొక్కమారు అందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నాను.






# రైతులు అందరూ కూటమి ప్రభుత్వం లో సంతోషంగా ఉన్నారు

**● గత ప్రభుత్వంలో ఎగ్గొట్టిన సబ్సిడీలు అన్నీ పునరుద్ధరించాం ● సూపర్ 6 పథకాలు అమలు చేస్తున్నాం ● జగన్ వ్యవహార శైలి మార్చుకోవడం లేదని పార్టీలో అందరూ పారిపోతున్నారు ● రాష్ట్ర హౌసింగ్ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

**విజయవాడ,జనవరి 13 (వార్తాప్రభ) :** సంక్రాంతి ఎవరికో అవగా హన లేకుండా జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతున్నారని.. సంక్రాంతి పండుగ అంటేనే రైతుల పండుగన్న విషయం జగన్ తెలుసుకోవా లని సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి ఎద్దేవ చేశారు. ఎన్టీఆర్ కలెక్టరేట్ లో మంగళ వారం పాత్రికేయుల సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎంతో సంతోషంగా సంక్రాంతి పండుగను రైతులు గ్రామాల్లో జరుపుకుంటుంటే అది గిట్టని వైసీపీ నాయకులు సంక్రాంతి కేవలం కూటమి నాయకులకే అని మాట్లడటం చాలా విడ్డూరంగా ఉందని, వారు తీవ్ర నిరాశా నిస్పృహులతో మాట్లడుతు న్నారన్నారు. జగన్ వ్యవహార శైలి నచ్చక పార్టీ లో అందరూ పారిపోతున్నారన్నారు. 4,56, 873 మంది రైతులు పండించిన 28,83,238 మెట్రిక టన్నుల ధాన్యంను సేకరించడం ద్వారా రూ. 6,569.84 కోట్లను రైతుల ఖాతాల్లో వేశారన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం దాన్యం డబ్బులను 2-3 నెలలకు రైతుల ఖాతాల్లో వేసేదని, కూటమి ప్రభుత్వం 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని చెప్పినా,



2-3 గంటల్లోనే దాన్యం డబ్బులను రైతుల ఖాతాల్లో వేస్తుందని అందుకు రైతులు సంతోషంగా సంక్రాంతి పండుగను చేసుకుంటూ గ్రామాల్లో సంభరాలు చేసుకుంటున్నారన్నారు. ఆ వేడుకలను వైసీపీ నాయకులు గ్రామాల్లో చూడలేక నిరాశ నిస్పృహులతో మాట్లాడుతున్నార న్నారు. సంక్రాంతి ఎవరికో కనీసీ అవగాహన లేకుండా, క్షేత్రస్థాయిలో అంశాలపై అవగాహన లేకుండా వైసీపీ నాయకులు మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు.. రైతులు అందరూ ఈ ప్రభుత్వం లో

- 2లో







# శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేతకు శ్యామ్ కు అల్లూరి సీతారామరాజు విశిష్ట సేవా పురస్కారం



● అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**కాకినాడ,జనవరి 13 (వార్తాప్రభ) :** అల్లూరి సీతారామరాజు స్మారక కళావేదిక కాకినాడ మండలి ఆధ్వర్యంలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత గుంటూరు శ్యాం కు అల్లూరి సీతారామరాజు విశిష్ట సేవా పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సూర్యకళా మందిరంలో అల్లూరి సీతారామరాజు స్మారక కళావేదిక వ్యవస్థాపక కార్యదర్శి పంపన దయానందబాబు ఆధ్వర్యంలో ఘంటసాల సంగీత కళాపీఠం, కాకినాడ ప్రముఖ గాయకులచే రావమ్మా మహాలక్ష్మీ రావమ్మా సిరులిచ్చే సంక్రాంతి లక్ష్మి స్వరనీరాజనం కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయం మహారధి కర్ణ ఏ.దక్షిణామూర్తి, తాండ్రపాపారాయుడు పి. సత్యనారాయణ,నేతాజీ సుభాష్ చంద్రబోస్ జి.హర్షవర్ధన్ వర్మ, అశ్వద్ధామ వి వెంకన్న బాబు, ద్రౌపతి నాగమణి, వీర పాణ్యం కట్ట బొమ్మ చిరంజీవి జయ వీర కృష్ణ , చాణిక్య ఎంవి లక్ష్మీనారాయణ, ఐ లవ్ యు నాన్న చిరంజీవి పి సహస్ర ఏకపాత్రాభినయాలు అందరినీ ఆకట్టకున్నాయి.దీనిలో భాగంగా కాకినాడ శ్యామ్ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపక చైర్మన్ జి.శ్యామ్ దంపతులకు కు అల్లూరి విశిష్ట సేవా పురస్కారం ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు,కళా వేదిక వ్యవస్థాపక కార్యదర్శి పంపన దయానంద బాబు,తదితర ప్రముఖులు మాట్లాడుతూ కాకినాడ కేంద్రంగా శ్యామ్ ఇనిస్టిట్యూట్ ను ఏర్పాటు చేసి అనేక మంది యువతను తీర్చి దిద్ది రక్షణ రంగంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా ఉద్యోగాలు సాధించిన ఘనత శ్యాం ఇనిస్టిట్యూట్ దే అన్నారు.అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ నేటి మార్గదర్శిగా నిలిచిన శ్యాం కు అల్లూరి సీతారామరాజు విశిష్ట సేవా పురస్కారం అందించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భామిరెడ్డి కొండవీటి గౌరవ అధ్యక్షులు ఘంటసాల సంగీతం ఉండవల్లి రంగారావు, ఘంటసాల అభిమానులు పాల్గొన్నారు.

# కొనుగులు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవాలి-న్యాయమూర్తి నేలపూడి

● కవులూరు లో వినియోగదారుల హక్కులు,పరిరక్షణ పై అవగాహన సదస్సు





**జి.కొండూరు,జనవరి 13 (వార్తాప్రభ) :** కొనుగులు చేసిన ప్రతి వస్తువుకు వినియోగదారులు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని నేలపూడి చిరంజీవి(జడ్జి) వినియోగదారుల కోర్టు న్యాయమూర్తి విజయవాడ పేర్కొన్నారు. మండలంలో ని కవులూరు గ్రామ శివారు ధన్వంతరి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో జిల్లా వినియోగదారుల కమిషన్ విజయ వాడ వారి ఆధ్వర్యంలో ఆదివారం వినియోగదారుల హక్కులు, పరిరక్షణ పై అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ జువ్వా వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సులో న్యాయమూర్తి చిరంజీవి మాట్లాడుతూ వినియోగదారు లు రూ.5 లక్షల వరకు ఎలాంటి ఖర్చు లు లేకుండా ఉచితంగానే న్యాయం పొందవచ్చు అన్నారు.ఎన్టీఆర్ జిల్లాలో ఈ మధ్య కాలంలో ఆగస్టు 2022 నుంచి ఇప్పటి వరకు వినియోగదారుల కు రూ. 7 కోట్ల వరకు ఖర్చులు,వడ్డీతో సహా ఇప్పించామని తెలిపారు. బాధితులు ఎవరైనా విజయవాడలో ఉన్న కోర్టుకు వచ్చి సందేహాలు, సలహాలు తీసుకోవచ్చు అని సూచించా రు.ఈ కార్యక్రమంలో వినియోగదారుల కోర్టు సభ్యుడు ఏవి రమణ, పోక్సో కోర్టు మాజీ పిపి జి.నారాయణ రెడ్డి, మాజీ అదనపు పిపి కె. జయరాజు, ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ జువ్వా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**95 మంది కి ఉచిత వైద్య పరీక్షలు :** మండలంలోని కవులూరు గ్రామం ధన్వంతరీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరంలో 95 మంది కి ఉచితంగా బిపి, షుగర్, ఇతర సాధారణ వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ జువ్వా వెంకటేశ్వర రావు తెలిపారు.రోగులకు ట్రస్ట్ ద్వారా నెలకు సరిపడా మందులు ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డా.యు. ఉమేష్ బాబు, ట్రస్ట్ సిబ్బంది రోగులకు వైద్య సేవలు అందించారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అరెస్టు

● 14.40 లక్షల విలువగల 39 మోటార్ సైకిళ్లు స్వాధీనం





**కాకినాడ,జనవరి 13 (వార్తాప్రభ) :** (ఆంధ్ర పత్రిక): కాకినాడ నగరంతో పాటు పలు కేంద్రాల్లో మోటార్ సైకిళ్ల చోరికి పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి 14 లక్షల 40 వేల విలువగల 39 మోటార్ సైకిళ్లను కాకినాడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించారు. దీనికి సంబంధించిన విషయాలను సోమవారం కాకినాడలోని 3 టౌన్ పోలీస్ స్టేషన్లో కాకినాడ డీఎస్పీ రఘువీర్ విష్ణు వివరాలు వెల్లడించారు. అనపర్తి మండలం పులగుర్త గ్రామాలకు చెందిన పసగడుగుల సత్యనారాయణ అనే పాత నిందితులతో పాటు కిర్లంపూడి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన రాజారపు కృష్ణ పిఠాపురం మండలం విరవ గ్రామానికి చెందిన గుదే మణికంఠలు ఈ కేసుల్లో ముద్దాయిలన్నారు. వీరు కాకినాడ నగరంలో ఉదయం వ్యాయామానికి కాకినాడ కొళాయి చెరువు, డీమార్ట్ వంటి చోట్ల పార్కింగ్ చేసిన మోటార్ సైకిళ్లను దొంగిలించేవారన్నారు. ఆ విధంగా మీరు దొంగిలించబడిన మొత్తం 39 మోటార్ సైకిళ్లను రికవరీ చేసినట్లు చెప్పారు. ఈ ముగ్గురు ముద్దాయిలలో ఒకరైన పసగడుగుల సత్యనారాయణ దొంగిలించబడిన మోటార్ సైకిల్తో దొరకగా మూడో పట్టణ పోలీసులకు సమాచారం రావడంతో అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా రాజారపు కృష్ణ, గుదే మణికంఠ కూడా ఈ చోరీల్లో ఉన్నారని వెల్లడించినట్లు చెప్పారు. వ్యాయామానికి వచ్చేవాళ్లు తప్పనిసరిగా వారు మోటార్ సైకిళ్లను అపహరణకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిఎస్పి రఘువీర్ విష్ణు చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో క్రైమ్ ఇన్స్పెక్టర్ వి కృష్ణ, లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్ కెవివి సత్యనారాయణ, త్రీ టౌన్ లా అండ్ ఆర్డర్ ఎస్ఐ ఎస్పై ఎం సాగర్ బాబు, త్రీ టౌన్ క్రైమ్ ఎస్పై వినయ్ ప్రతాప్ ఇతర కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు అందరూ కటమి ప్రభుత్వం లో సంతోషంగా ఉన్నారు

(మొదటి పేజీ తరువాయి)

సంతోషంగా ఉన్నారన్నారు.. గతంలో ఎగ్గొట్టిన సబ్సిడీలు అన్నీ కూటమి ప్రభుత్వం పునరుద్ధరించిందన్నారు.. కూటమి ప్రభుత్వం అన్ని పథకాలు అమలు చేస్తోందన్నారు.. సూపర్ 6 పథకాల్లో ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా పథకం క్రిం రూ. 3,000 నుంచి 4,000 కు పెన్షన్లను పెంచి నెలకు దాదాపు 63 లక్షల మందికి పైగా అందిస్తుందన్నారు.. దీపం పథకం ద్వారా 82,97,371 మందికి సిలండర్ల పంపిణీ చేసి రూ. 639 కోట్లను సబ్సిడీగా అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ల్యాండ్ టైటలింగ్ యాక్టు ద్వారా భయానికి గురైన ప్రజల భయాన్ని పోగొట్టేలా ఆ చట్టాన్ని రద్దు చేయడం వల్ల సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకుంటున్నారన్నారు... దాదాపు 200 కు పైగా అన్న క్యాంటీన్లు ప్రారంభించి 5 రూపాయలకే పేదవారి ఆకలి తీరుస్తున్నామన్నారు.. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామాలకు సిమెంట్ రోడ్లు వచ్చాయన్నారు.. వైసీపీ పాలనలో రూ. 6,679 కోట్ల విదేశీ పెట్టుబడులు వస్తే... కూటమి ప్రభుత్వం 6 నెలల్లోనే దాదాపు రూ. 85 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. ఏపీలో పెట్టుబడి పెట్టడానికి పెద్ద పెద్ద కంపెనీలు వస్తున్నాయన్నారు... మంత్రి లోకేష్ విదేశీ పర్యటనల ఫలితంగా రాష్ట్రంలో అనేక ఐటీ కంపెనీలు టీసీఎస్, గూగుల్ కంపెనీ, మిట్టల్ స్టీల్ ప్లాంట్ లు రాష్ట్రానికి వచ్చేలా చేసారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ఉన్న నమ్మకంతో రాష్ట్రంలో అనేక కంపెనీలు వస్తున్నాయని అందులో భాగంగా గ్రీన్ కో తదితరమైన కంపెనీలున్నాయన్నారు. 65 వేల కోట్లతో సిబిజి ప్లాంట్లు పెట్టడానికి ముఖ్యమంత్రిలో ఎం ఓ యు తో పాటు అనుమతులు కూడా వచ్చాయన్నారు.. 2018-19 లో అదానీ డేటా సెంటర్ కు కేటాయిస్తే, వైసీపీ కనీసం దాని గురించి పట్టించుకున్న దాఖలాలు కూడా లేరన్నారు... ఆ సెంటర్ రావడానికి వైసీపీ ప్రయత్నించలేదన్నారు..

# స్పెల్ బి పోటీలలో సత్తా చాటిన నారాయణ విద్యార్థులు



**మైలవరం,జనవరి 13 (వార్తాప్రభ) :** విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా నారాయణ విద్యా సంస్థ విజయవాడలో నిర్వహించిన స్పెల్ బి పోటీలలో ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నారాయణ స్కూల్ విద్యార్థులు తమ సత్తాచాటారు. ఈ పోటీలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన నారాయణ స్కూల్స్ ఏ.జి.యం.హరీష్ బసవరాజు అధ్యక్షతన నిర్వహించారు. జోనల్ వారీగా నిర్వహించిన స్పెల్ బి పోటీలలో వందలాది మంది విద్యార్థులు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించ దానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని మైలవరం నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.రత్నకుమారి అన్నారు.ఈ పోటీల లో పి పి 2 నుంచి విరాట్, అక్షయ్ లు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు గెలుపొందిన విద్యార్థులకు ఆర్.ఎన్ డి మరియా పట్రిక్ , ప్రిన్సిపాల్ రత్న కుమారి షీల్డ్స్ బహుకరించి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమం లో ఈ కిడ్స్ కో-ఆర్డినేటర్ కమర్జహన్, ఈ కిడ్స్ ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మన సంస్కృతులను మనం కాపాడుకుందాం - ఎన్ ఆర్ఐ వల్లభనేని గిరిబాబు





**విస్సన్నపేట,జనవరి 13 (వార్తాప్రభ) :** భారతదేశం సంస్కృతి సాంప్రదాయాలకు పెట్టింది పేరని మన సంస్కృతులను మన నాగరికతను మనం కాపాడుకుందాం అని ఎన్ఆర్ఐ వల్లభనేని గిరి బాబు అన్నారు. సంక్రాంతి పర్వదినాలలో ఒకవైపు ఇంటింటా కొత్త అల్లుళ్ల రాక ప్రతి ఇంట ముంగిట నైనానందకరమైన రంగవల్లులు నభూతో నభవిష్యతి అన్న చందంగా ప్రతి ఇల్లు ఉంటుందని కలగర గ్రామపంచాయతీ నందు సంక్రాంతి సంబరాలు భాగంగా ముగ్గుల పోటీని ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మన గ్రామంలో ఎంతో నైపుణ్యంతో రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దిన ప్రతి తెలుగింటి ఆడపడుచుకు వందనం అభివందనం అని ఆయన చెప్పారు. ప్రతి ఒక్క తెలుగింటి ఆడపడుచుకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని కులమత రాజకీయాలకు అతీతంగా మన గ్రామపంచాయతీని ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా పని చేద్దామన్నారు. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి పొందిన కోట రాణి కి ఎనిమిది వేల రూపాయలు విలువైన బహుమతులను మరియు షీల్డ్ ను అందించారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి పొందిన రాణి మాట్లాడుతూ విజేతలను ప్రకటించక ముందే తాను మీడియాకు తనకే మొదటి బహుమతి వస్తుందని జోస్యం చెప్పానని పది సంవత్సరాలుగా ముగ్గుల పోటీలలో పాల్గొంటున్నారని సమయస్ఫూర్తితో సందేశాత్మకమైన ముగ్గులు వేస్తూ ప్రేక్షకుల మనసు లలో చోటు సంపాదించుకోవటం నాకు అలవాటేనన్నారు.అదే విధంగా ఈ ముగ్గుల పోటీ సంక్రాంతి సంబరాలకు సంబంధించింది కావున తాను భోగి మంటలు హరిదాసులు గొబ్బెమ్మలు అవయవదానం చేయాలని బాలికలను రక్షించాలని చెరుకు గడలు పాలమీగడలు వరి ధాన్యం కంకులను సన్నాయి మేళాలను కోరిన వరాలు ఇచ్చే కొంగుబంగారం అమ్మలు కన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ ఆదిపరాశక్తి కనకదుర్గమ్మ తల్లి కేంద్రంగా బంతి పువ్వుల వలయాకారంలో ముగ్గు వేయటం జరిగిందని అందరూ కలిసి ఉండాలని ఐక్యతతోనే ఏదైనా సాధించగలమని మెసేజ్ ఇస్తూ మరి ఒక వైపు పిండి వంటలు కమ్మగా భోగి మంటలు వెచ్చగా కలగర గ్రామ ప్రజలు చల్లగా ఉండాలని ముగ్గు పైన మొదటి లైన్ పంచ్ వేయడం జరిగింది అని ఆమె తెలియజేశారు . గత పది సంవత్సరాలుగా పలు ప్రాంతాలలో జరిగిన ముగ్గుల పోటీలలో 25 మిక్సీలు 10 గ్రైండర్లు రెండు టీవీలు పొందడం జరిగిందని ఆమె అన్నారు. పుట్రెల మారెమ్మ దేవాలయం ఎండోమెంట్ ఉద్యోగినిగా తాను సేవలందిస్తున్నాను అని తన మనో సంకల్పం సిద్ధించిందని తాను ముందుగా చెప్పినట్లుగానే ప్రథమ బహుమతి సాధించానని ఎన్ఆర్ఐ వల్లభనేని గిరి బాబుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న మరో 34 మంది ఆడపడుచులకు కూడా కన్సలేషన్ బహుమతులు అందించడం పట్ల సంక్రాంతి పండగ ఒకరోజు ముందే ముగ్గుల పోటీలో తమ ప్రతిభను ప్రదర్శించిన ప్రతి ఆడపడుచుకు వచ్చిందని ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు జి వెంకటేశ్వరరావు, అన్న బాబు, వల్లభనేని వెంకటేశ్వరరావు బిజెపి నాయకులు ఎన్ సూరిబాబు జనసేన నాయకులు చెన్నారావు పాల్గొనగా న్యాయ నిర్ణేతులు గా విన్నకోట విశ్వ భారతి లీలాకుమారిలు పాల్గొన్నారు. రాబోయే కాలంలో యువతకు వారి బంగారు భవిష్యత్తుకు వారి కలలు సహకారం చేసుకునేందుకు కావలసిన వాతావరణాన్ని పలు రకాల ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు. నేటికీ ఎన్ ఆర్ ఐ గిరిబాబు కలగర గ్రామానికి ఎన్నికల ముందు భోగి నాడు రావడం జరిగిందని సంవత్సర కాలంగా తెలుగుదేశం పార్టీకి గెలుపు ఫలాలు అందించేందుకు ఆయన చేసిన పట్టుదల కృషి ఉదారత ఆయన అందించిన ఆర్థిక చేయూత సర్వత్రా తెలిసిందేనని తుది పలుకులుగా సమిష్టిగా అభినందనలు తెలియజేశారు.

# అపూర్వ కలయిక




**హనుమాన్ జంక్షన్,జనవరి 13 (వార్తాప్రభ) :** నూజివీడు రైల్వే గేట్ దగ్గర నివసిస్తున్న పల్నాటి సత్యనారాయణ మరియు చోడే వెంకయ్య కుటుంబ సభ్యుల అపూర్వ కలయిక తో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయని కుటుంబ సభ్యులు పల్నాటి పెద్ద మస్తాన్ మరియు చోడే సుబ్బారావులు తెలిపారు. ఉద్యోగ మరియు వ్యాపార నిమిత్తం వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్నా కుటుంబ సభ్యులందరూ పదమూడు సంవత్సరాల నుంచి కలుసుకోవడం ద్వారా నేటితరం వారసులకు మంచి అవకాశం అని తెలిపారు. భోగి మంటలు, ఆటపాటలతో సంక్రాంతి పండుగలు జరుపుకోవడం మన తెలుగువారి సాంప్రదాయం అని ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాలతో ఈ పండుగలు వాడవాడలా జరుపుకోవాలని జిల్లా పరిషత్ హై స్కూల్ అప్పనవీడు ప్రధానోపాధ్యాయులు తోట పుష్పావతి తెలిపారు.

# తిరుపతి సబ్ జైలులో భోగి, సంక్రాంతి సంబరాలు





**తిరుపతి, జనవరి 13 (వార్తాప్రభ) :** తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో ఈ రోజు తిరుపతి సబ్ జైలులో రిమాండ్ ఖైదీల కోసం ఈరోజు భోగి, సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఖైదీలను ఉద్దేశించి ప్రసంగించారు. జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ధైర్యంగా ఎదుర్కొని, సన్మార్గంలో నడవాలని ఆయన ఖైదీలకు సూచించారు. ఈ పవిత్రమైన రోజున తాము చేసిన తప్పులను గుర్తించి, మంచి మార్గంలో నడిచేందుకు ప్రయత్నించాలని, సమాజంలో మంచి పౌరులుగా మారాలని ఆకాంక్షించారు. తిరుపతి సిటీ ఛాంబర్ వారు తమ 1090 వ కార్యక్రమాన్ని మీరు జీవితంలో చేసిన చిన్న చిన్న తప్పులవల్ల ఈ రోజు మీ ఇంటి వారికి, సంక్రాంతి పండుగకు దూరమైనందు వలన మీలో పరివర్తనకు బీజం వేయడానికి ఇక్కడ సంక్రాంతి సంక్రాంతి సంబరాలను జరపడం అభినందనియం అన్నారు. అలాగే ఇక్కడ ఉన్న ఖైదీలలో చాలా వరకు ఎర్ర చందనం కేసులలో అరెస్ట్ అయినవారే ఉన్నారని, వారందరు తెలుసుకోవలసిన విషయం, ఈ శేషాచలం అడవులు సాక్ష్యత్తు శ్రీ వెంకటేశ్వరుడు నడయాడిన ప్రదేశం అని, ఈ అడవులలోని సంపద శ్రీవారిదని, కావున ఇకపై ఆ దేవుని అడవులను ఎవరో స్వర్ధపరులకోసం నాశనం చేయకుండా ఆ స్వామి కృపా కటాక్షాలకు పాత్రులుగా సన్మార్గంలో నడవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు కె.ఎస్. వాసు, తిరుపతి జువాలరి మార్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్య నారాయణ గారు కూడా పాల్గొని ఖైదీలందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఖైదీలను ఉత్సాహపరిచి, వారిలో నూతనోత్తేజం, ఆశలు నింపే ప్రయత్నం చేశారు. అనంతరం తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్షులు ఆయుబ్ ఖాన్, వ్యవస్థాపక కార్యదర్శి షణ్ముగం యాదవ్ ఖైదీలందరికి పండ్లను, ప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ గురుశేఖర్ రెడ్డి, ప్రముఖ వెటర్నరీ శాస్త్రవేత్త కరుణానిధి, ఎస్. వి. యూనివర్సిటీ డీన్ స్టాన్లీ జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భోగిమంటతో సంక్రాంతికి ఆహ్వానం పలికిన కుటుంబాలు



**మచిలీపట్నం,జనవరి 13 (వార్తాప్రభ) :** పండగలలో పెద్ద పండుగ సంక్రాంతి. అన్ని వర్గాల ప్రజలను అలరిస్తూ బంధువులను, స్నేహితులను, అభిమానుల ను ఒక చోటికి చేర్చి అత్యంత సంతోషంగా కుటుంబాలతో జరుపుకునే సంక్రాంతి నాలుగు రోజులపాటు మైమరిపిస్తుంది. పిండివంటలతో ఇష్టమైన వంటకాల రుచులతో తనివి తీర ఆరగించి మళ్లీ వచ్చే సంక్రాంతి కోసం ఎదురుచూసే గొప్ప పండుగ సంక్రాంతి. కాగా శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత మంచు కురుస్తున్న వేళ, చిక్కటి చీకటిలో చలిగాలులు వీస్తున్న వేళ, తెల తెల్ల తెల్లవారుతుండగా ప్రతి ఇంటిలో దీపాలు వెలిగాయి. కుటుంబ సభ్యులు ఇంటి ముంగిట భోగిమంట వేసుకుని చలి నుంచి తమను తాము వెచ్చదనం కోసం భోగిమంట చుట్టూ చేరి కబుర్లు చెప్పుకుంటూ గడిపారు. అలా గడిపిన వారిలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనగల నారాయణ తమ్ముడు బుల్లయ్య కుటుంబ సభ్యులు, రాష్ట్ర చిట్టికర్నాల సాధికారిత అధ్యక్షులు అక్కుమంతి రాజా కుటుంబ సభ్యులతో పాటు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారు ప్రముఖులు సంక్రాంతికి ఆహ్వానం పలికారు. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ పండుగలను ఇంటిల్లపాది ఆహ్లాదంగా జరుపుకోవాలని కొత్త బట్టలతో ముస్తాబయేందుకు సమాయత్తమయ్యారు.

# ఘనంగా గోదాదేవి కళ్యాణం



**మచిలీపట్నం,జనవరి 13 (వార్తాప్రభ) :** గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామానికి సమీపంలో ఉన్న చిన్న ఆకుల మన్నడలో సంక్రాంతి పండుగను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. 70 సంవత్సరాల క్రితం చిన్న ఆకుల మన్నడలో అభయ కోదండ రామాలయం నిర్మాణం బూరెగడ్డ వీరాంజనేయులు కుటుంబ సభ్యులు అందరు సహకారంతో చేశారు. ఇప్పుడు రామాలయం నిర్మాణం ఆ గ్రామ ప్రజలందరికీ సహకారంతో బూరగడ్డ వీరాంజనేయులు కుటుంబ సభ్యులు పునర్నిర్మాణంతో పాటు విస్తరించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆటలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. సోమవారం గోదా కళ్యాణాన్ని అత్యంత వైభవంగా జరిపారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని నగర సంకీర్తనలు జరుగుతున్నాయి. ఫిబ్రవరి 10వ తేదీన అభయ కోదండ రామాలయం రాజగోపురం ప్రతిష్ట అత్యంత ఘనంగా ఆలయ కమిటీ ద్వారా జరపనున్నట్లు వీరాంజనేయులు చెప్పారు.

# గొల్లపూడిలో సంక్రాంతి సంబరాలు

● భోగి వేడుకలలో పాల్గొన్న ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్









**విజయవాడ రూరల్(గొల్లపూడి),జనవరి 13 (వార్తాప్రభ) :** మండలంలోని గొల్లపూడిలో గ్రామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. సంక్రాంతి సంబరాలలో భాగంగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)తో పాటు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సతీ సమేతంగా సంక్రాంతి సంబరాల్లో సోమవారం తెల్లవారుజామున పాల్గొని భోగి మంటలు వెలిగించారు.ఈ సందర్భంగా వారు తెలుగు ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందు గా దివంగత నేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు.సాంప్రదాయబద్దంగా పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు.చిన్నారులకు భోగిపళ్ళు పోశారు. పాలపొంగళ్ళు కార్యక్రమంలో పాల్గొన్నారు.గంగిరెద్దుల విన్యాసాలు తిలకరించారు.ముఖ్యంగా కోలాట నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. కోలాట వేడుకల్లో శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఆయన సతీమణి వసంత శిరీష పాల్గొన్నారు.అనంతరం ఎంపీ కేశినేని శివ నాథ్ (చిన్ని) మాట్లాడుతూ గత ఐదేళ్లల్లో లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా సంక్రాంతి పండుగను ప్రజలు చాలా సంతోషంగా జరుపుకుంటున్నారని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకా రం పెంచిన పెన్షన్ తో పాటు, అన్నక్యాంటీన్లు, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. సంక్రాంతి పండుగ ముందు ఉద్యోగులకు పాత బకాయిలు చెల్లించటం జరిగిందన్నారు.కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి పండుగ జరుపుకోవటానికి సొంత ఊర్లకి ప్రజలు తరలి రావటం చాలా సంతోషంగా ఉందన్నారు.శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో వచ్చే సంక్రాంతి నాటికి సంక్రాంతి సంబరాలు మరింత మిన్నంటుతాయన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు బొమ్మసాని సుబ్బారావు, జంపాల సీతారామయ్య, పార్టీ సీనియర్ నాయకులు గూడపాటి పద్మశేఖర్ ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జనవరి 13 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా 127 డివిజన్ గిరి నగర్ లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పెరిక శివ, సీనియర్ నాయకులు నయీమ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ముగ్గులను వీక్షించి గెలుపొందిన వారికీ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టీ .శ్రీనివాస్, గురువ రెడ్డి, ఆర్ ఎం ప్రకాష్, శ్యామ్, వెంకటేష్, శ్రీనివాస్ ముదిరాజ్, నజీర్, మాధవి రాణి, హేమలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు. -కుమార్ యాదవ్.



**కూకట్ పల్లి,జనవరి 13 (వార్తాప్రభ) :**శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్.సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగని పంటల పండుగలైన భోగి సంక్రాంతి కనుమ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను శ్రేయస్సునుఆయురారోగ్యాలను తీసుకురావాలని ఆకాంక్షించారు.భోగి మకర సంక్రాంతి పర్వదినాలకు మన సంస్కృతిలో గొప్ప ప్రాముఖ్యత ఉందన్నారు.భోగి మంటలు రంగ వల్లులు హరిదాసుల కీర్తనలు గంగిరెద్దుల ఆటలు గాలిపటాల సందళ్లు పైరుపచ్చల కళకళలు రైతు లోగిళ్ళలో ధాన్యం రాసులు పిండి వంటల ఘుమఘుమలు బంధుమిత్రుల సందళ్లతో కనువిందు చేసే మన అందరి పండుగ సంక్రాంతి అని కుమార్ యాదవ్ అన్నారు.

# సగరుల సంక్షేమానికి సాయి శక్తుల కృషి....

**జగద్గిరిగుట్ట సగర సంగం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ....**



**కూకట్ పల్లి,జనవరి13(వార్తాప్రభ):**జగద్గిరిగుట్ట సగర సంఘం వారి నూతన ఆంగ్ల సంవత్సరం -2025 క్యాలెండర్ ను పిఏసి చైర్మన్ శేర్లింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట సగర సంఘం నూతన కార్యవర్గానికి భోగి,సంక్రాంతి శుభాకాంక్షలతో పాటు అభినందనలు తెలియజేశారు.జగద్గిరిగుట్ట సగర సంఘంనూతన అధ్యక్షులుగా నియమితులైన నాగరాల రామకృష్ణ సాగర్, ప్రధాన కార్యదర్శి వేముల సుదర్శన్ సాగర్, కోశాధికారి సురాయపల్లి భీమయ్య సాగర్ లను ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు సగర సంఘం అభివృద్ధికి నిరంతరం శక్తివంచనతో కృషి చేయాలని ,అందరి సమిష్టి కృషి తో సగర సంఘం అభివృద్ధికి పాటుపడాలని తెలియచేసారు.జగద్గిరిగుట్ట సగర సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ,మీకు అందుబాటులో ఉంటానని, ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ నాయకులు జి సంజీవరెడ్డి, నాయినేని చంద్రకాంతరావు, దొడ్ల రామకృష్ణ గౌడ్, జగద్గిరిగుట్ట సగర సంగం స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.పి.రాంసాగర్, స్టీరింగ్ కమిటీ సభ్యులు, గౌని సత్యనారాయణ సాగర్, ఆర్కే దయాసాగర్, దేశెట్టి గోపాల్ సాగర్, సగర సంగం సభ్యులు జి.ఆంజనేయులు సాగర్, చంద్రమోహన్ సాగర్, మోడల మురళి సాగర్ ,గౌని రాము సాగర్, మోడల వెంకటరమణాసాగర్, కెపి చిరంజీవి, చిలుక శ్రీనివాస్ సాగర్ ,చంద్రశేఖర్, ఎమ్మెస్ శ్రీనివాస్, సిడి రమేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకలోని గానుగాపూర్ శ్రీ దత్తాత్రేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు...

**పల్లకి సేవలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...**



**కూకట్ పల్లి,జనవరి 13 (వార్తాప్రభ):** కర్ణాటక రాష్ట్రంలోని గానుగపూర్ లో వెలిసిన త్రిమూర్తుల స్వరూపమైన శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి దివ్యదర్శనమును గావించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మకర సంక్రాంతి పౌర్ణమి సందర్భంగా నిర్వహించే పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి పల్లకి సేవ చేశారు. దత్తాత్రేయ స్వామి అశీస్సులు తోడై ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని,అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించాలని, ఆకాంక్షిస్తూ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించి స్వయంగా తన చేతులతో వడ్డేపల్లి రాజేశ్వరరావు భక్తులకు వడ్డించారు.

# సింగరేణిలో సైడ్ అవుతున్న పర్యవేక్షణ?!!

**● ఆఫీసర్స్ పర్యవేక్షణ లోపంతో ఉత్పత్తికి అడ్డంకి ● పదేపదే తెగుతున్న కన్వేయర్ బెల్ట్స్ ● బెల్ట్ డ్రమ్స్ పగలడంతో కొనసాగుతున్న ప్రొడక్షన్ హ్యాంపర్ ● అండర్ గ్రౌండ్ బొగ్గు ఉత్పత్తిపై "జిఎం" చొరవ శూన్యమేనా? ● సంబంధిత అధికారులపై ఎంక్వయిరీ, చర్యలు కానరావా? ● 11వ గనిలో అధికారుల పనితీరు మెరుగు పడదా? ● సింగరేణిలో నిర్లక్ష్యం అనే పదం కనుమరుగవదా?**




**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 13 (వార్తాప్రభ ప్రతినిధి)**పర్యవేక్షణ లోపంతో ఉత్పత్తికి అడ్డంకి పదేపదే కనిపిస్తున్నది. సమయంతో పాటు నష్టం వాటిల్లుతున్నది. అండర్ గ్రౌండ్ 11వ గనిలో పదేపదే సబ్ వే కన్వేయర్ బెల్ట్స్ తెగుతుండడంతో ప్రొడక్షన్ హ్యాంపర్ కొనసాగుతున్నట్లు స్పష్టమైన సమాచారం. గత రాత్రి షిఫ్టులో బెల్ట్ డ్రమ్స్ పగలడంతో ఉత్పత్తికి అడ్డంకి కలిగినదని, దానివల్ల సంస్థకు నష్టం వాటిల్లుతున్నదని కొందరు కార్మికులు తమ తమ అభిప్రాయాలను మీడియాతో పంచుకుంటున్నారు. అండర్ గ్రౌండ్ బొగ్గు ఉత్పత్తి ఆశాజనకంగా లేని నేపథ్యంలో ఎన్ని రకాల వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాలు సిఎండి, డైరెక్టర్లు నిర్వహించిన స్థానిక జిఎం చొరవ శూన్యమేనా? అనే ప్రశ్న తలెత్తుతున్నదని అందుకు స్పష్టమైన నిదర్శనం 11వ గనిలో జరుగుతున్న ప్రొడక్షన్ హ్యాంపరే ఉదాహరణ అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీడియా సమావేశాలలో, గని ఆవరణలో జరిగే సమావేశాలలో అధికారులు ఊకదంపుడు ఉపన్యాసాలు చెబుతున్నారు తప్ప ఆచరణలో పెట్టడానికి కనీస ప్రయత్నం చేయడం లేదని విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. సింగరేణిలో నిర్లక్ష్యం అనే పదం కనుమరుగవదా? అనే క్వశ్చన్ మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగులుతున్నదని ఆవేదన చెందుతున్నారు. భూగర్భ గనుల బొగ్గు ఉత్పత్తి ఆశాజనకంగా లేనప్పటికీ ఉపరితల గని బొగ్గు ఉత్పత్తితో సింగరేణి సంస్థను లాభాల బాటలో తీసుకువెళు_న్నప్పటికీ అధికారుల పర్యవేక్షణా లోపంతో ఇలాంటి నష్టం వాటిల్లుతున్నదని, భూగర్భగనుల ఉత్పత్తికి సంబంధించిన విషయాలపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ ఇకముందు ప్రొడక్షన్ హ్యాంపర్ జరగకుండా చర్యలు తీసుకోవాలని 11వ గని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

# సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**- శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి,జనవరి 13 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు,ప్రజాప్రతినిధులకు,కార్పొరేటర్లకు ,నాయకులకు,కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు,అధికారులకు, అనాధికారులకు,మిత్రులకు, శ్రేయాభిలాషులకు మరియు ? బంధుమిత్రులు,కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందోత్సాహల మధ్య భోగి పండగను జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ భోగి పండుగ ?శుభాకాంక్షలు? తెలియజేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భోగి నాడు తెల్లవారుజామునే లేచి భోగిమంటలు వేయడం ఆనవాయితీ అని ఆవు పేడతో తయారైన పిడకలు,మామిడి, రావి,మేడి చెట్ల అవశేషాలు, తాటాకులు లాంటివి భోగి మంటల్లో వేస్తారు అని.అంతే కాకుండా ఇంట్లోని పాత వస్తువులను కూడా భోగి మంటల్లో వేస్తుంటారు అని అంటే పనికిరాని చెత్త ఆలోచనలకు స్వస్తి పలికి.. కొత్తమార్గంలోకి పయనించాలని దీని అర్థం అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియజేసారు. దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం ప్రారంభం కానుండటంతో.. కాలంతో వచ్చే మార్పులను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉండాలని బోధించేదే భోగి పండుగ అని,ప్రజలందరు సుఖ సంతోషాలతో చక్కటి వాతావరణంలోఆనందయకంగా కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందోత్సాహల మధ్య భోగి పండగను జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ మరోసారి మీకు భోగి పండుగ ?శుభాకాంక్షలు? తెలియచేస్తున్నాను అని పీఏసీ చైర్మన్ గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ గాంధీ మనవరాలు అన్య,మనవడు ఆర్య వీర్ తదితరులు పాల్గొన్నారు.



# పద్మావతి కాలనీలో ఆకట్టుకున్న రంగవల్లులు!!

**● రెట్టింపు ఉత్సాహంతో పోటీలో పాల్గొన్న మహిళా మణులు ● సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా నిలిచిన ముగ్గులు ● సకల సంబరాల కలయికే సంక్రాంతి పండగ ● కాలనీ ప్రజల కోసం వికాస్ కళాశాల సహకారం అభినందనీయం ● 25వ డివిజన్ కార్పోరేటర్ నగునూరి సుమలత రాజు**

**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 13 (వార్తాప్రభ ప్రతినిధి)**సకల సంబరాల కలయికే సంక్రాంతి పండగ అని అన్నారు రామగుండం నగర పాలక సంస్థ 25వ డివిజన్ కార్పోరేటర్ నగునూరి సుమలత రాజు. ఈ మేరకు సోమవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ సుమలత రాజు విజేతలుగా నిలిచిన ప్రథమ లావణ్య, ద్వితీయ అశ్విత హాసిని, తృతీయ సునీత వర్షలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..... పద్మావతి కాలనీ ప్రజల కోసం బృహత్తరమైన ఆలోచన చేసిన కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ నాగండ్ల రవికుమార్ సహకారం అభినందనీయమని అన్నారు. మహిళలందరూ ఒకచోట సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలలో పాల్గొని తమ తమ అభిరుచులను ముగ్గుల ద్వారా సమాజానికి తెలియజేయడం హర్షించదగిన విషయమని తెలిపారు. ప్రతి ఏటా మహిళలందరూ ఇలాగే సంక్రాంతి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా వేసిన ముగ్గులు కాలనీవాసులనే కాక ముగ్గులను తిలకించిన వారిని సైతం ఆకట్టుకోవడం కొస మెరుపు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి పోటీదారు మహిళలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంబటి సతీష్, రమేష్, కిరణ్, లక్ష్మీనరసయ్య, శ్రీనివాస్, అధిక సంఖ్యలో మహిళలు, చిన్నారులు, కాలనీవాసులు పాల్గొన్నారు



# బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలోమదర్ థెరీసా కాలనీ లో సంక్రాంతి ముగ్గుల పోటీలు..

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న.. -కార్పొరేటర్ నిహారిక గౌడ్,**



**జవహర్ నగర్, జనవరి,13:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ మదర్ థెరిస్సా కాలనీ ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలోబోగి,సంక్రాంతి పండగను పురస్కరించుకొని సుఖినోభవంతు ట్రస్ట్ వారి సహకారంతో,కాలనీ అధ్యక్షులు బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.60మంది మహిళలు,20మంది పిల్లలు పోటీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ మరియు ట్రస్ట్ మేనేజ్ మెంట్ రత్నప్రభ, వరలక్ష్మి,గిఫ్ట్ దాతలు మోహిని నారాయణ, విజయ రెడ్డి,మాధవి,రాజశ్రీ నిర్మల లు పాల్గొన్నారు. మొదటి బహుమతి ఈ శ్వేత 2వ బహుమతి జి మానుశ్రీ మరియు 3వ బి పూజ కు బహుమతులు ఇచ్చారు. మరియు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుతులు అందజేశారు.బూడిద వెంకటేష్,భాషవల్లి దయాకర్ చారి,మీనాక్షి,ఎం మంజుల, రవి,కె శ్రీను,కె వెంకటేష్, ఎం శారద,సుధా, శ్వేత, రాకేష్, కిషోర్,దివాకర్ సంతోషం వ్యక్తం చేస్తూ,కార్పొరేటర్ నిహారిక గౌడ్ కు మరియు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.

# ప్రైవేటు బస్సు చార్జీలపై ఈ అజమాయిషీ ఏమిటో....

**సినీ టికెట్ రేట్ల పై అదుపు ఏది ...**



**విజయవాడ, జనవరి 12: (నిమ్మరాజు చలపతిరావు)** సంక్రాంతి తెలుగువారి పర్వదినం విమానాలు..... రైళ్ళు.... బస్సులు.... టాక్సీలు.... రద్దీ రద్దీ. ఇది ఈనాటిది కాదు గత కొన్ని ఏళ్లుగా చూస్తున్నదే.... అయితే సరైన ముందస్తు ప్రణాళిక లేదు. ఉదా॥ విమాన ఛార్జి హైదరాబాద్ - విశాఖ మధ్య 4 నాలుగు వేల రూపాయలు నుంచి రూపాయల 17 వేలకు చేరింది. పట్టించుకునేవారు లేరు. ఇక ప్రైవేటు బస్సులో హైదరాబాద్ నుంచి విజయవాడకి 2000 పైన చార్జి చేస్తున్నారు ఇదంతా బాగుంది. రవాణా శాఖ - పోలీస్ శాఖ అధికారులు మాత్రం రేట్లు పెంచితే కేసులు పెట్టి సీజ్ చేస్తున్నామని హెచ్చరికలు చేస్తున్నారు. అసలు వీరికి ఈ అధికారం ఉందా.... బస్సులు జాతీయకరణ తదుపరి ప్రైవేటు బస్సులు కాంట్రాక్ట్ క్యారేజీ గానే నడవాలి.. విడివిడిగా టికెట్లు విక్రయించరాదు. ఒక పాయింట్ నుంచి మరో పాయింట్ కు మాత్రమే వెళ్ళాలి ప్రభుత్వం నేడు టికెట్ రేటు పెంచవద్దని చెబుతున్నది అంటే ఆర్టీసీకి సమానంతరంగా స్టేజ్ క్యారేజ్ గానే నడిపిస్తున్నట్లు అర్థమవుతుంది.

# శిల్పారామం లో వైభవోపేతంగా సంక్రాంతి సంబరాలు







**శేరిలింగంపల్లి,జనవరి 13 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో సంక్రాంతి సంబరాలలో హరిదాసు లు,గంగిరెద్దులు,పిట్టల దొర, ఎరుకల సాని, బుడబుక్కల, జంగమ దేవరలు సందడి చేస్తున్నారు. ఉదయం నుండి విచ్చేసిన సందర్శకుల కోసం పాటలు,విన్యాసాలతో అలరిస్తున్నారు.సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ వారు ఏర్పాటు చేసిన గారడీ గొంబె బుట్టబొమ్మలు, యక్షగాన కళాకారులూ సందర్శకులను అలరించారు.తాడేపల్లి సుబ్బలక్ష్మి బృందం సంక్రాంతి,గొబ్బిళ్లు పాటలతో అలరించారు.రేణుక ప్రభాకర్ బృందం గోదా కళ్యాణం కూచిపూడి నృత్య రూపకం ఎంతగానో ఆకట్టుకుంది.భోగి పండుగ పురస్కరించుకొని చిన్న పిల్లలందరికి భోగి పళ్ళ ఉత్సవం నిర్వహించారు.

# ప్రియాంక గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ జనవరి 13 (వార్తా ప్రభ)**కాంగ్రెస్ అధినేత ప్రియాంక గాంధీ ని వయనాడ్ ఎంపీగా ప్రశంసిస్తూ, పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు ఢిల్లీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రియాంక గాంధీకి జన్మదిన శుభాకాంక్షలతో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వయనాడ్‌లో భారీ మెజారిటీతో ఎంపీ గా ఎన్నికైనందుకు వారిని అభినందించారు. గత అసెంబ్లీఎన్నికల సమయంలో పాలకుర్తి నియోజకవర్గానికి వచ్చారని. మరోసారి పాలకుర్తి నియోజకవర్గాన్ని సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించాలని ప్రియాంక గాంధీని కోరారు. ఆ విషయంపై ఆమె సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

# అంగరంగ వైభవంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం






**కుత్బుల్లాపూర్ జనవరి 13 (వార్తాప్రభ) :** సూరారం కాలనీ వాసుదేవ ఆశ్రమంలో సోమవారం గోదా రంగనాథ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ కార్యక్రమంలో శ్రీధరాచార్యులు, కందాల వంశీకృష్ణమాచార్యులు, కార్తికాచార్యులు, ధర్మకర్త వకులాదేవి బ్రహ్మానందం, రమణమ్మ, సూర్యనారాయణ, లత కుమార్, వైకుంఠం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని కన్నుల పండుగగా తిలకించారు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి పులకించిపోయారు.

# ఎడిటోరియల్

## జగన్ తగ్గడం సరే.. నాయకుల మాటేంటి?

నేను మారాను.. నేనేమిటో తెలుసుకున్నాను.. ఇక నుంచి గ్యాపులు రాకుండా లేకుండా చూసుకుంటాను. అని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తన పరివారానికి హామీ ఇస్తున్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయిన దరిమిలా వైసీపీ అధినేత చాలా వరకు తనను తాను తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని రోజులు బింకానికి పోయినా.. పట్టుదలలకు ప్రాధాన్యం ఇచ్చినా.. నాయకుల తిరోగమనం.. పార్టీ పతనావస్థకు చేరుకుంటోందన్న సంకేతాల నేపథ్యంలో జగన్ తనను తాను తగ్గించుకుంటూ వచ్చారు. ఈ క్రమంలోనే గత నాలుగు రోజులుగా ఆయన పార్టీ నాయకులకు "నేను మారాను. మిమ్మల్ని కూడా పట్టించుకుంటాను. మీ మాటే వింటాను" అంటూ.. మొర పెట్టుకుంటున్నారు. ప్రజల మధ్యకు వెళ్లాలని వారి సమస్యలు వినాలని.. వారితో మమేకం కావాలని కూడా చెబుతున్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పని చేయాలని అంటున్నారు. వాస్తవానికి ఎన్నికలకు ముందు వరకు తనంతటి వాడు రాజకీయాల్లో ఉన్నా డంటే.. అది తానేనని చెప్పుకొచ్చారు జగన్. తను ఎంచుకున్నవారికి మాత్రమే టికెట్లు ఇచ్చారు. కాదన్న వారిని బయటకు పంపేశారు. తన మన అన్న తేడా కూడా చూడలేదు. దీంతో సీనియర్ల నుంచి దిగ్గజ నాయకుల వరకు చాలా మంది ఉసూరు మంటూ బయటకు వచ్చారు. ఇక, గెలుపు గుర్రం ఎక్కడం మాట అటుంచి గత ఎన్నికల్లో వైసీపీకి చావు దెబ్బ తగిలింది. ఫలితంగా 11 స్థానాలకే పరిమితమయ్యారు. ఈ ప్రభావం తర్వాత కూడా.. జగన్ పునరాలోచన చేయలేక పోయారు. తనకు తానే కట్టుకున్న బంగారు పంజరంలో ఉండిపోయారు. అయితే.. కాలం చాలా బలమైంది. సీనియర్ల నుంచి అనేక మంది నాయకులు పార్టీని వదిలేస్తున్నారు. కడప జిల్లాలో కార్పొరేషన్ రేపో మాపో కుదేలయ్యే పరిస్థితి వచ్చేసింది. దీంతో తనను తాను తెలుసుకున్న జగన్.. పార్టీ నాయకులను కార్యకర్తలను తరచుగా బతిమాలే పరిస్థితి వచ్చింది. ఉండండి.. ఇది మన పార్టీ అని తన నోటి వెంట అంటున్నారంటే.. మానసికంగా జగన్ చాలా దిగివచ్చినట్టే. అయితే.. ఇప్పటి వరకు పార్టీలో అవమానాలు ఎదుర్కొన్నారని చెబుతున్న కొందరు నాయకులు ఏమేరకు దిగి వస్తారనేది ప్రశ్న. వారు కలిసి జగన్‌తో అడుగులు వేస్తారా? లేక.. తమ దారి తాము చూసుకుంటారా? అనేది చూడాలి.

## హెల్మెట్ వాడడం నిండు ప్రాణాలు రక్షణకే..

● ట్రాఫిక్ కానిస్టేబుల్ ప్రాణాలు కాపాడిన హెల్మెట్ ● పోలీసులు కేసులు రాస్తున్నారనే ధోరణి పక్కన పెట్టండి ● రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కాపాడే హెల్మెట్ ని అందరూ ధరించండి ● వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏ సి పి రామచంద్రరావు పిలుపు



**విజయవాడ పశ్చిమ జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హెల్మెట్ ధరించడం వల్ల విజయవాడ నగరంలో ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ తన నిండు ప్రాణాలు దక్కించుకుంటూ... నగర పోలీసులకు,ప్రజలకు ఓ విలువైన సందేశం ఇచ్చారని సోమవారం ఉదయం జరిగిన ఓ సంఘటన రుజువు చేస్తోంది.ఇంటి నుంచి డ్యూటీ కి వెళ్తున్న కానిస్టేబుల్ కు కనకదుర్గ ఫ్లైఓవర్ పై రోడ్డు ప్రమాదం జరిగింది. 6వ ట్రాఫిక్ కానిస్టేబుల్ గోపాల కృష్ణ తన బైకులో ప్రయాణిస్తుండగా వెనకనుంచి లారీ ఢీ కొట్టడంతో కింద పడిపోయాడు. అదృష్టవశాత్తు అతను హెల్మెట్ ధరించడంతో ఎటువంటి గాయాలు కాకుండా ప్రాణాలు కాపాడుకున్నాడు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు వెంటనే స్పందించి, అతడిని ప్రథమ చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. హెల్మెట్ ధరించకపోతే తీవ్ర గాయాలు లేదా మరణం సంభవించేది.ఈ సంఘటన ప్రతి ఒక్కరికీ ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది %-% ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి, అది జీవితం కాపాడుతుంది.ఈ విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలని వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏ సి పి రామచంద్రరావు పిలుపునిచ్చారు. ఐతే మృత్యువు ఏ రూపంలో పొంచివున్నప్పటికి రోడ్డు ప్రమాదాల్లో మనందరికీ ప్రాణరక్షణ కోసం హెల్మెట్ ఎంతగానో ఉపయోగ పడుతుందనడానికి ఈ సంఘటన ద్వారా తేటతెల్లం అవుతుందని అందుకే పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారని భయంతో హెల్మెట్ వాడకుండా ఇదంతా మన ప్రాణాలు కాపాడడానికి అనే విషయాన్ని గ్రహించి అందరూ హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ ఏ సి పి రామచంద్రరావు హితవు పలికారు.

## అస్త్ర అపార్ట్మెంట్ వద్ద వైభవంగా భోగి మంటలు

### సంప్రదాయ సంక్రాంతి పండుగ మొదటి రోజు సందడే సందడి

**విజయవాడ పశ్చిమ జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సంక్రాంతి సంబరాలు సందర్భంగా విజయవాడ నగరంలో సంప్రదాయ సంక్రాంతి పండుగ మొదటి రోజు పల్లెటూరులను మరిపించాయి. సోమవారం వేకువ జామున నగర వాసులు చలి పులిని భోగి మంటలతో తరిమేశారు. ఈ క్రమంలో భాగంగా విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలోని చనమోలు వెంకట్రావు (సి వి ఆర్ ) ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన పడమర వైపున ఉన్న శివశక్తి నగర్ లోని అస్త్ర అపార్ట్మెంట్ వాసులు సోమవారం తెల్లవారు జామున భోగి మంటలు వేసి సందడి చేశారు. భోగి మంటలు చుట్టూ ప్రదక్షిణలు చేసి సంక్రమయునికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ ప్రతినిధులు, మహిళలు చిన్నారు తదితరులు పాల్గొన్నారు.





## విజయవాడ నగరం నడిబొడ్డున కోడిపందాల బరుల ముసుగులో మినీ క్యాసినోవ సెంటర్లు

**ఏ బరిలో అయినా కోడిపందాలు కన్నా ఎక్కువగా జూదం**

**ప్రధానంగా పేకాట ,గుండాట, లోనా బయట**

**తెదేపా ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పించిన పోతిన వెంకట మహేష్**



**విజయవాడ పశ్చిమ జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలో, రూరల్ ప్రాంతాల్లో కోడి పందాలు బరులు గురించి పోతిన వెంకట మహేష్ ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పించారు.ఒక్కొక్క బరికి 20 నుంచి 30 లక్షల రూపాయలు స్థానిక ప్రజా ప్రతినిధికి మరియు అధికారులకి అందజేస్తున్నారంటే ఒక్కొక్క బరిలో ఎన్ని లక్షల రూపాయల వ్యాపారం జరుగుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.హైకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని కోడిపందాల బరులకు అనుమతి లేదని పోలీస్ శాఖ వారు బహిరంగ ప్రకటన ఇచ్చారు. అదంతా పచ్చి అబద్ధమా?కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేకాటకి అధికారికంగా ఆమోదం లభించిందా? అంటూ ప్రశ్నించారు.ప్రతి కోడిపందాల బరిలో పేకాట యదేచ్ఛగా నడుస్తుంది ప్రజల్ని మాయగాళ్ళు ఇస్తాను సారం దోచుకుంటున్నారు అందుకు కూటమి ప్రభుత్వం అండదండలున్నాయని ఆరోపించారు. సంక్రాంతి అంటే సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోయేలా కేవలం కోడిపందాలు పేకాట మద్యం కు మన సంస్కృతి మారిపోతుందా అనే అనుమానం కలుగుతుందనిపోతిన వెంకట మహేష్ ఆవేదన వ్యక్తంచేశారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ కు తప్పిన పెను ప్రమాదం.

### హెల్మెట్ వినియోగించడం వలన చిన్న చిన్న గాయలతో బయటపడ్డ కానిస్టేబుల్







**విజయవాడ పశ్చిమ జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్.టి.ఆర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఆరవ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ మురళి కృష్ణ సోమవారం తన బైక్ పై హెల్మెట్ పెట్టుకుని విధులకు వెళుతున్న సమయంలో కనకదుర్గ ఫ్లైఓవర్ వద్ద అదే దారిలో వేగంగా వస్తున్న టిప్పర్ లారీ బైక్ ను ఢీకొట్టింది.ఈ ప్రమాదం లో కిందపడినా తలకు హెల్మెట్ ఉండటం వలన హెడ్ ఇంజూరి అవ్వకుండా చిన్న చిన్న గాయాలతో తన ప్రాణాలను కాపాడుకున్నాడు.తరువాత మెరుగైన చికిత్స నిమిత్తం ఆంధ్ర హాస్పిటల్ కు తరలించారు.నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ ప్రయాణించే సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలని ఆదేశాలను జారీ చేయడం జరిగింది. అదే విధంగా ప్రజలందరికీ హెల్మెట్ ఆవశ్యకత తెలుపుతూ ప్రజలందరూ విధిగా హెల్మెట్ ధరించాలని పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం మరియు హైకోర్ట్ వారి ఆదేశాల మేరకు నగరంలో వాహన తనిఖీలను నిర్వహించడం జరుగుతుంది. అందుకే హెల్మెట్ లేకుండా వాహనాలను నడిపే వారికి హెల్మెట్ లను కూడా అందించడం జరిగింది.ఈ క్రమంలో నగర పోలీస్ కమీషనర్ సూచనలతో నగరంలో అత్యధికంగా విధిగా హెల్మెట్ ధరించి ప్రయాణాలను సాగిస్తున్నారు. బెంజ్ సర్కిల్ వద్ద ఎ. ఐ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా 17 నిముషాలు గమనించగా ఎవరేజ్ గా 84.2 శాతం హెల్మెట్ దరిస్తున్నారని తెలిసింది. రోడ్డు ప్రమాదలలో హెల్మెట్ ధరించకపోవడం వలనే అత్యధికంగా మరణిస్తున్నారు.సోమవారం కేవలం కానిస్టేబుల్ హెల్మెట్ ధరించడం వలన మాత్రమే రోడ్డు ప్రమాదంలో చిన్న చిన్న గాయలతో బయటపడ్డాడు. మీ కుటుంబ సభ్యులను గుర్తు చేసుకుని మీ ప్రయాణాలను సాగించాలని, ఇది గమనించుకుని ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ వాహనాల ద్వారా ప్రయాణాలను సాగించాలని సి పి తెలియజేసారు.



## వైభ వంగా గోదాదేవి కళ్యాణం...

**పెనుగంచిప్రోలు జనవరి 13( వార్త ప్రభ )** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు నరసింహస్వామి కోవెల్లో గోదాదేవి కళ్యాణం భోగిపండ్ల కార్యక్రమం వైభవంగా జరిగింది,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులకు దాతలు సంహ కారంతో అన్నదానం చేశారు.

## ఘనంగా పేరా బత్తుల రమణ జన్మదిన వేడుకలు

**విజయవాడ పశ్చిమ ,జనవరి 13: (వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ 48వ డివిజన్ అధ్యక్షులు పేరా బత్తుల రమణ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. చిట్టినగర్ సెంటర్లోని రమణ కార్యాలయం వద్ద 48వ డివిజన్ టిడిపి కార్యదర్శి పిళ్ళా వెంకన్న ఆధ్వర్యంలో రమణ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పేరా బత్తుల రమణ- రాజేశ్వరి దంపతులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం సీనియర్ నాయకులు ఉప్పాడి రాము, భోగవల్లి నాగబాబు మాట్లాడుతూ పేద ప్రజలకు అండదండగా పేరా బత్తుల రమణ నిలిచారని ప్రశంసించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారంలో తన వంతు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు అడ్డూరి శంకర్, చొక్కార అప్పారావు, పాల్వాయి దాసు, పాల్వాయి ప్రసాద్, నారాయణ, శేఖర్, దాసరి ఏసు, ఖాసీం, చిన్నా, రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్, కే. ప్రసాద్ తదితరులు పాల్గొని పేరాబత్తుల రమణను శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## సంక్రాంతి సందేశం



వచ్చింది సంక్రాంతి
తెచ్చింది నవకాంతి
జగతిలో మెండుగా
గుండెలో నిండుగా
ముంగిట్లో ముగ్గులు
నింగిలోని చుక్కలు
తెచ్చెను సదనాలకు
అంతులేని సొబగులు
ఇంటిలో సంబరము
తాకింది అంబరము
రైతన్న ఎద్దులతో
భువిని కోలాహలము
హరిదాసు కీర్తనలు
గంగిరెద్దుల ఆటలు
దోచునోయ్! హృదయాలు
ఇంటికొచ్చిన పంటలు
సఖ్యత పండాలని
సభ్యత పెరగాలని
సంక్రాంతి సందేశము
అక్షరాలాదేశము

**గద్వాల సోమన్న ,**
9966414680

## శివశక్తి నగర్ లోని విఘ్నేష్ హైట్స్ అపార్ట్మెంట్ లో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు



**విజయవాడ పశ్చిమ జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ఉన్న శివశక్తి నగర్ లోని విఘ్నేష్ హైట్స్ అపార్ట్మెంట్ వద్ద సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. సోమవారం వేకువ జామున జరిగిన భోగి మంటలు వేడుకల్లో అపార్ట్మెంట్ వాసులు అంతా ఒక్కసారిగా కేరింతలు తో భోగి మంటలు కార్యక్రమాన్ని నిర్వహించారు. లయబద్ధంగా భోగి మంటలు చుట్టూ తిరుగుతూ తమ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అపార్ట్మెంట్ ముందు వేసిన అందమైన రంగవల్లులు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ ప్రతినిధులు, మహిళలు, యువతీ యువకులు, చిన్నారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

● దారపనేని చంద్రశేఖర్



**కనిగిరి జనవరి 13 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను నియోజకవర్గ ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని, సంక్రాంతి సకల శుభాలు అందించాలని, భోగిమంటలతో ప్రతి కుటుంబంలో భోగభాగ్యాలు వెల్లి విరియాలని, సరదాల సంక్రాంతిని సరదాగా జరుపుకోవాలని కమ్మని కనుముతో ప్రతి కుటుంబము సంతోషభరితంగా వర్ధిల్లాలని, పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పర్వదినాన ముంగిళ్ళ ముగ్గులతో, హరిదాసు గానాల తో, వాకిళ్ళ ముందర గంగిరెద్దుల విన్యాసాలతో సంక్రాంతి పండుగను నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని దారపనేని ఆకాంక్షించారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన షంషూర్ , హాజీ గౌస్



**పామూరు జనవరి 13 వార్తా ప్రభ ప్రతినిధి**పామూరు పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పామూరు మండల ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ షంషూర్, హాజీ గౌస్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను నియోజకవర్గ ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని, సంక్రాంతి సకల శుభాలు అందించాలని, భోగిమంటలతో ప్రతి కుటుంబంలో భోగభాగ్యాలు వెల్లి విరియాలని, సరదాల సంక్రాంతిని సరదాగా జరుపుకోవాలని కమ్మని కనుముతో ప్రతి కుటుంబము సంతోషభరితంగా వర్ధిల్లాలని, పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పర్వదినాన ముంగిళ్ళ ముగ్గులతో, హరిదాసు గానాల తో, వాకిళ్ళ ముందర గంగిరెద్దుల విన్యాసాలతో సంక్రాంతి పండుగను పామూరు మండలంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని షేక్ షంషూర్, హాజీ గౌస్ ఆకాంక్షించారు.

## నియోజకవర్గం ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు-ఎమ్మెల్యే బోడె ప్రసాద్



**పెనమలూరు జనవరి 13 వార్త ప్రభ** సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో అద్భుత ప్రారంభాలకు నాంది పలికి ప్రతీ కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటూ పెనమలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.భోగభాగ్యాలతో భోగిని, సిరి సంపదలతో సంక్రాంతిని, కనువిందుగా కనుమని జరుపుకోవాలని ఆకాంక్షించారు.కష్టాలను దహించే భోగి మంటలు, ధాన్యపు రాసులతో నిండిన గదులు, ఇంటి ముంగిట కళకళలాడే అందమైన రంగవల్లులు, చిన్నారుల చిరునవ్వులు,పిండి వంటల ఘుమ ఘుమలు, బంధుమిత్రుల సందళ్లు, బసవన్నల ఆటపాటలతో సంక్రాంతిని ఆనందోత్సాహాల నడుమ అంగరంగ వైభవంగా జరుపుకోవాలన్నారు. మకర సంక్రాంతి ప్రజల జీవితానికి ప్రకాశాన్ని అందించాలని, ప్రతీ ఇంటిని ఆనందంతో నింపాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆకాంక్షించారు.

## కుల్లూరులో భోగి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు



**కలువాయి జనవరి 8 (వార్తాప్రభ)** సంక్రాంతికి స్వాగతం పలుకుతూ భోగి మంటలతో మొదలైన సంక్రాంతి సంబరాలు సోమవారం తెల్లవారుజామున భోగి మంటలు వేశారు.కొత్త జంటల కేరింతల మధ్య సందడి చేస్తూ భోగి మంటలు వేశారు.సంక్రాంతి సంబరాలలో భాగంగా కుల్లూరు గ్రామం నందు మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం నళినమ్మ ఆశీస్సులతో మాదాసు యజ్ఞపవన్ అపర్ణ శివాలి ఆధ్వర్యంలో పిల్లలకు సాంస్కృతిక కార్యకమాలు నిర్వహించారు

# బరితెగించిన జూద రాయుళ్లు

- అవనిగడ్డ నియోజకవర్గంలో విచ్చలవిడిగా కోడి పందాలు ,జూదాలు.
- పత్తాలేని నియంత్రణా కమిటీలు.
- కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్.







**అవనిగడ్డ:జనవరి 13(వార్తాప్రభ ప్రతినిధి)** అస్మదీయుల అండదండలతో అవనిగడ్డ నియోజకవర్గంలో పందెం రాయుళ్లు బరితెగించారు.సంక్రాంతి సాంప్రదాయం ముసుగులో ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున బరులు ఏర్పాటు చేసి వ్యవస్థీకృత జూదాలకు తెరలేపి జనంజేబులు కొల్లగొట్టారు.పండుగకు ముందు నుంచే జిల్లా కలెక్టర్ జూదాల నియంత్రణపై దిగువ శ్రేణి అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చి పలు సందర్భాల్లో హెచ్చరించినప్పటికి క్షేత్రస్థాయిలో సంభందిత అధికారులు పూర్తిగా వైఫల్యం చెందడం వెనుక అవినీతి, ఒత్తిళ్ళకు లొంగిపోవడమేనని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.సకల హంగులతో ఏర్పాటు చేసిన బరులు జాతరను తలపిస్తున్నాయి.గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆర్భాటంగా ఏర్పాటు చేసిన నియంత్రణా కమిటీలు కాగితాలకే పరిమితం అయ్యాయి.జాతీయ రహదారులు, రద్దీగా ఉండే రహదారులు,నివాస ప్రాంతాల సమీపంలోనే పెద్ద ఎత్తున జూదకార్యకలాపాలు జరుగుతున్నా తొంగిచూసిన నాథుడు లేడు.దీంతో జూదాల నిర్వాహకుల ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది.ఘంటసాల మండలంలో ఏర్పాటు చేసిన ఓ బరిలో ఒక అడుగు ముందుకు వేసి కనీసం భోగి పండుగ కూడా రాకముందే అంటే ఒకరోజు ముందే ఫ్లడ్ లైట్ల వెలుగులో పదుల సంఖ్యలో కోళ్ళతో లక్షల్లో పందాలు ఆడించి నిర్వాహకులు సత్తాచాటినా నియంత్రణాధికారులు పత్తాలేకపోవడం విచ్చలవిడితనానికి నిదర్శనంగా చెప్పవచ్చు.జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేసిన అధికారగణం బాగానే లాభపడినట్లు బహిరంగంగానే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కోడిపందాలతో పాటు వివిధ రకాల జూదాల నిర్వహణతో జూదాలను వ్యవస్థీకృతం చేసిన నిర్వాహకులు తొలిరోజే భారీగా లాభాలార్జించినట్లు ప్రచారం జరుగుతోంది.బరులలో నిర్వాహకులు ఏర్పాటు చేసుకున్న ప్రైవేటు సైన్యం ఆగడాలతో కలత చెందిన కొందరు ఎదిరించి వాగ్వివాదానికి దిగడంతో అన్నిచోట్లా స్వల్ప ఘర్షణలు చోటుచేసుకున్నాయి.అవనిగడ్డ నియోజకవర్గ వ్యాప్తంగా కోడి పందాలు,ఇతర జూదాలలో తొలిరోజు సాయంత్రానికి కోట్లలో నగదు చేతులు మారినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**విజయవాడ పశ్చిమ జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భవానిపురం విద్యాధరపురంలోని ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ లో ఉన్న భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు... స్కూల్ ఆవరాణాన్ని రంగవల్లులతో సుందరంగా అలంకరించారు... సాంప్రదాయ శోభ సంతరించేలా వేడుకలను ఘనంగా..జరిగిన ఈ ..వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రజావైద్యశాల డాక్టర్ శ్రావణ్ కుమార్,సీనియర్ జర్నలిస్టు యేమినేని వెంకట రమణ పాల్గొన్నారు...ఎంతో ఓర్పుతో ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు సేవలు అందిస్తున్న ప్రిన్సిపాల్ సునీత,సిబ్బందిని వారు అభినందించారు..డాక్టర్ శ్రావణ్ పుట్టినరోజు పురస్కరించుకొని సెంటర్ లో విద్యార్థులతో కలిసి వేడుకలు జరుపుకున్నారు...పుట్టిన రోజున ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులతో పుట్టిన రోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ శ్రావణ కుమార్ అన్నారు. తదనంతరం విద్యార్థినీ ,విద్యార్థులకు ప్రిన్సిపాల్ సునీత,డాక్టర్ శ్రావణ్ కుమార్,సీనియర్ జర్నలిస్టు వెంకట రమణ భోగి పళ్ళు పోశారు...సెంటర్ లో ప్రత్యేక అవసరతలు ఉన్నవిద్యార్థినీ ,విద్యార్థులకు అవసరమైన స్పీచ్ థెరపీ ,ఫిజియోథెరపీ ,ఆక్యుపేషన్ తెరపి వంటి సేవలను అందిస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జే సునీత తెలిపారు ...ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులకు సేవలు అందించేందుకు భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు ...సెంటర్ వివరాల కొరకు 99 85 95 13 97 ,95 73 992920 నెంబర్ సంప్రదించాలని ప్రిన్సిపాల్ సునీత తెలిపారు సంక్రాంతి వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు..

## వైభవంగా శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం.



**కోడూరు, జనవరి 13 (వార్తా ప్రభ) :**అభినవ మేల్కట్ గా ప్రసిద్ధి చెందిన కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామంలో శ్రీమన్నారాయణ స్వామి వారి ఆలయం నందు శ్రీ గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆదివారం త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి వారి పర్యవేక్షణలో 22 మంది దంపతులచే కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు.అనంతరం మధ్యాహ్నం అన్న సమాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూరగడ్డ హరనాథ్ బాబు, జూపూడి సుభా చంద్రబోస్, అడుసుమిల్లి రాము, తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్తు బిల్లులతో భోగి మంటల నిరసన సెగలు

**విజయవాడ పశ్చిమ జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపు మేరకు 45 వ డివిజన్, న్యూ భగత్ సింగ్ నగర్ లో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపు ను నిరసిస్తూ బోగీ మంటల్లో విద్యుత్ బిల్లులు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ మాట్లాడుతూ రాష్ట్రం లో అధికారం వున్న ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంపు విషయంలో "ఏరు దాటిన తరువాత తెప్ప తగలేసిన" చందంగా వ్యవహరిస్తున్నదన్నారు. ప్రతిపక్షం లో వున్నపుడు విద్యుత్ చార్జీల పెంపు నాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై ""బాదుడే బాదుడు ""అంటూ కార్యక్రమాలు నిర్వహించి,గత ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ విస్తృత ప్రచారం చేయడం ,తో పాటు తాము అధికారం లోకి వస్తే విద్యుత్ చార్జీల పెంపు దల్ల చేయబోమని, అవసరాల నిమిత్తం వాడుకున్న యూనిట్స్ కి మాత్రమే ఛార్జ్ లు విధిస్తామని, ట్రూఅప్ చార్జీలు విధించ బోమని ఎన్నికల ప్రణాళిక లో చెప్పడం, స్వయంగా సిఎం చంద్రబాబు పలు బహిరంగ సభలలో మాట్లాడటం జరిగింది..కానీ ఇప్పుడు వస్తున్న బిల్లులు సామాన్య , మధ్యతరగతి కుటుంబాల ప్రజలను మరింత షాక్ కు గురి చేస్తున్నాయన్నారు.. కూటమి ప్రభుత్వ విధానం పట్ల మహిళలు ఆగ్రహం వెలిబుచ్చడం తో పాటు ఈ విద్యుత్ చార్జీల పెంపు ను నిరసిస్తూ,విద్యుత్ అదనపు భారం నుండి ప్రజలను విముక్తులను చేయాలని కోరుతో ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి భోగి మంటలలో విద్యుత్ బిల్లులు తగుల పెట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు పి.తవుడమ్మ, కోటి మల్లీశ్వరి,ఆర్ జ్యోతి ,జి.శాంతి, అరుణ,పొగిరి మణి,సామ్రాజ్యం, అంకమ్మ,వళ్ళమ్మ, మున్నీ, కాసులమ్మ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వనాథపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు

ముఖ్యఅతిథిగా విచ్చేసిన విక్కుర్తి శ్రీనివాసరావు



**కోడూరు, జనవరి 13 (వార్త ప్రభ) :** గత 5 సంవత్సరాల నుంచి సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజా సంఘాల, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు.సోమవారం భోగి పర్వదినాన మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విశ్వనాథపల్లి గ్రామంలో గల శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లి దేవాలయం వద్ద స్వర్గీయ తోట రత్తయ్య దారపురెడ్డి గోపాలకృష్ణ స్ఫూర్తిదాయకంతో మహిళలకు ముగ్గులు, చిన్నారులకు కుర్చీలాట, యువతకు పరుగు పందెం, స్లో సైక్లింగ్, ఇలాంటి ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినవిక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ఇలా సంప్రదాయ బద్దంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన మహిళలకు, చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తోట.శాంకిషోర్ నాయుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పోలినాయుడు, గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రరావు, పోలాబత్తిన మోహన్రావు, కోప్పనాతి తాతయ్య, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఏపీ మత్స్య కార్మికులు, మత్స్య కార్మిక సంఘం సిఐటియు, విశ్వనాథపల్లి గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గూడూరులో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విజేతలకు బహుమతి ప్రధానం చేసిన డిసి చైర్మన్ పోతన స్వామి



**పెడన జనవరి 13 (వార్తాప్రభ ప్రతినిధి)** గాంధీ బొమ్మ సెంటర్లో సంక్రాంతి సందర్భంగా లెమన్ స్పూన్ స్లో మోటార్ సైకిల్ మ్యూజికల్ చైర్ ఆటలు పోటీలు సోమవారం నిర్వహించడం జరిగింది. విజేతలకు డిసి చైర్మన్ పోతన స్వామి నాయుడు బహుమతులను అందజేశారు. లెమన్ స్పూన్ లో విజేతలుగా నిలిచిన అల్లం లక్ష్మి కుసుమకు మొదటి బహుమతి 2 వేలు నగదు బహుమతి నిడుమోలు భవ్యశ్రీ కి రెండో బహుమతి వెయ్యి రూపాయలు మ్యూజికల్ చైర్స్ లో విజేతగా నిలిచిన ముదినేని సురేఖకు మొదటి బహుమతి 2 వేలు రూపాయలు వీరవల్లి భారతికు వెయ్యి రూపాయలు రెండో బహుమతి స్లో మోటర్ సైకిల్ విజేతలుగా నిలిచిన పోతన గంగాధర్ కు 2 వేలు రూపాయలు మట్టా సాయికి రెండో బహుమతి వెయ్యి రూపాయలు అందించడం జరిగింది కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్ మాజీ సర్పంచ్ పోతన రామోజీ గొరిపర్తి ఫణి సాతా కుమార్ స్వామి అమరరాపు సుబ్బారావు పోటీలకు న్యాయం నిర్ణయతలుగా మత్తు అరుణ రాసంశెట్టి భవనారాయణ బొమ్మ ప్రభు వ్యవహరించారు

## చేనేత కళ పరిరక్షణకు అందరూ పునరంకితమవ్వాలి

- ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు బండారు ఆనందప్రసాద్




**పెడన జనవరి 13 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్-2025 ను మంగళగిరి పట్టణంలోని ఆర్ ఆర్ కన్వెన్షన్ లో శనివారం చేనేత రాష్ట్ర నాయకుల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెడన మున్సిపల్ మాజీ చైర్మన్ భండారు ఆనంద ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి చేనేత ప్రముఖులందరూ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. చేనేతలు రాజకీయపరంగా మరింతగా ఎదగాలని చేనేతల ప్రాధాన్యతను మరింత పెంచుకొని చేనేతల ఆత్మగౌరవం పెంపొందించుకోవడం కోసం, చేనేత కార్మికులు సంక్షేమం కోసం చేనేతలు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. చేనేతలకు రాజకీయంగా అన్ని పార్టీలూ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. చేనేతలకు రాజకీయ ప్రాధాన్యత తగ్గించడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతలకు రాజకీయ ప్రాధాన్యతను సాధించుకునే విధంగా చేనేత నాయకులు అందరూ కలిసికట్టుగా ఉండాలని ఆయన అన్నారు. చేనేత నాయకులు అందరితో కలిసి పెద్ద బహిరంగ సభ ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ బహిరంగ సభలో అనే నిర్ణయాలపై ఫిబ్రవరి 2వ తేదీన క్రిష్ణాజిల్లా, గన్నవరంలో రాష్ట్రంలోని చేనేత ప్రముఖుల అందరితో కలిసి ముందస్తు సన్నాహక సమావేశం ఏర్పాటు చేయనున్నామనీ, ఆ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చేనేత నాయకులు అందరూ విధిగా హాజరు కావాలన్నారు. ఆ సమావేశంలో సభ యొక్క ఉద్దేశం, సభ లక్ష్యాలు విధివిధానాలు సభ ఎప్పుడు,ఎక్కడ, ఎలా నిర్వహించాలనే అంశాలపై చర్చించి ఒక నిర్ణయం తీసుకొని బహిరంగ సభ నిర్వహిస్తామని అన్నారు. ఆ సమావేశంలో అందరి నిర్ణయాలు తీసుకొని ఒక ఏకాభిప్రాయానికి రావడం జరుగుతుందని భండారు ఆనందప్రసాద్ తెలిపారు. చేనేత సమాజం ఒకప్పుడు దేదీప్యమానంగా విరాజిల్లిందనీ చేనేత కార్మికులు, చేనేతలంటే సమాజంలో ఎంతో గౌరవం ఉండేదని ఇప్పుడు చేనేతలంటే సమాజానికి చిన్న చూపు వున్నదని అన్నారు. చేనేతలలో ఉన్న 18 స్వజాతి చేనేత కులాలే కాకుండా చేనేత కార్మిక సంఘాలు ఇతర సంఘాల ప్రముఖులను రాజకీయ ప్రముఖ నాయకులను కూడా ఒక వేదికపై తీసుకువచ్చి, రాష్ట్రంలో ఉన్న చేనేతలు అందరినీ భాగస్వామ్యులను చేసి, ఈ సమావేశంలో బహిరంగ సభకు సంబంధించిన అన్ని నిర్ణయాలను సమష్టిగా తీసుకోవడం జరుగుతుందని భండారు ఆనంద ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, జనసేన మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఏ పీ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, మంగళగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఆప్కోమాజీ చైర్మన్ మరియు జనసేన నాయకులు గంజి చిరంజీవి ఆప్కో మాజీ చైర్మన్ వైఎస్ఆర్సీపీ చేనేత విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చిల్లపల్లి మోహనరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, తిరుపతి నిత్యాన్నదాన దేవంగ సత్రం ప్రధానకార్యదర్శిఏ ఐ డబ్ల్యూ ఎఫ్ జాతీయ గౌరవ అధ్యక్షులు నక్కిన చిన వెంకట్రాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కర్ణభక్త సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధానకార్యదర్శి డా.సమతం రమణమహేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కైకాల సంక్షేమ సంఘం రాష్ట్ర సమన్వయకర్త మరియు ఏ ఐ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇనమాల శివరాం ప్రసాద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మరియు ఏ ఐ డబ్ల్యూ ఎఫ్ జాతీయ అధికారప్రతినిధి రాపోలు జగన్, ఇస్రో (షార్) విశ్రాంత అధికారి ఏ ఐ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి నాప కుమారస్వామి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ ఛైర్ పర్సన్ వావిలాల సరళాదేవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ (ఏపీ స్టేట్ హాండీక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్) మాజీ ఛైర్ పర్సన్ బడిగించల విజయలక్ష్మి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి సి కమీషన్ మాజీ సభ్యులు అవ్వారు ముసలయ్య కోస్తాంధ్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు జి వి నాగేశ్వర రావు, కరికాల నిత్యాన్నదాన శ్రీశైలం సత్రం వ్యవస్థాపకులు పాలేటి బాలయోగి విశ్రాంత బ్యాంక్ మేనేజర్ యునెస్కో దక్షిణ భారత దేశ సమన్వయ కర్త రామనాథం పరమేశ్వర రావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కర్ణభక్త సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుడక సూర్యనారాయణ గుంటూరు నగర పద్మశాలి సంఘం అధ్యక్షులు ఏ ఐ డబ్ల్యూ ఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షులు గుఱ్ఱం చిన వీరయ్య చేనేత మరియు బి సి రాష్ట్ర నాయకులు బడిగించల చంద్రమౌళి, ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం రాష్ట్ర కో-కన్వీనర్ డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు మునగాల మల్లేశ్వరరావు ఏపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రామనాథం పూర్ణచంద్రరావు ఆంధ్రపదేశ్ చేనేత ప్రజాతంత్ర కర్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరపాటి కోటేశ్వరరావు మంగళగిరి మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జొన్నాదుల వర ప్రసాద్ (మణి) కార్యదర్శి కాసుల రవి అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు బల్ల వెంకటరమణ ప్రధానకార్యదర్శి ఆల్లక తాతారావు కోశాధికారి అల్లక నమశ్శివాయ ధర్మవరం పట్టు చీరల ఉత్పత్తిదారులు మరియు విక్రయదారులు సంక్షేమ సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి తొగట వీరక్షత్రియ సంక్షేమ సంఘం ప్రతినిధి పల్లా కోటేశ్వరరావు మంగళగిరి పద్మశాలి సంఘం అధ్యక్షులు చింతకింది కనకయ్య ప్రధానకార్యదర్శి దామెర్ల కుబేరస్వామి, ప్రముఖ వ్యాపావేత్తలు ఇంజుమూరి శ్రీనివాసరావు ఇమంది శ్రీనివాస రావు ప్రఖ్యాత జర్నలిస్టు సిరందాసు నాగార్జున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి సి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చింతా నాగరాజు నీలూరి శ్రీను ఏపీ చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు కట్ట హేమసుందరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కరికాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.కారెళ్ళ గణపతి కె.లక్ష్మణరావు ఆకురాతి రాజేష్ చేనేత కార్మిక సంఘం నాయకులు బత్తూరి మోహనరావు గొట్టిముక్కల బాలాజి మరియు బాత్తుల గిరిబాబు బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కుర్మా రాహుల్ ప్రధాన కార్యదర్శి ఏరాసు అరుణ్ బాబు వర్కింగ్ ప్రెసిడెంట్ బూసం శ్రీనివాస రావు బాపట్ల జిల్లా అధ్యక్షులు పృథ్వి ఆదిశేషు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్ ఎమ్ శ్రీనివాసులు కాగితాల రాజశేఖర్ ముతికి వేంకటేశ్వర రావు కొసనం శ్యామల రావు మాన్యం అచ్చయ్య పోతాబత్తిని పవన్ కుమార్ మరియు పట్టుసాలి భావసార క్షత్రియ కుర్ని స్వకులసాలి సామాజికవర్గాల ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాజ్యోతి లో సంక్రాంతి సంబరాలు



**హనుమాన్ జంక్షన్, జనవరి 13(వార్తాప్రభ)**హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి లో సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా సంబరాలు నిర్వహించారు. హనుమాన్ జంక్షన్ కు చెందిన సాయి కృష్ణ కోలాట సమాజం వారిచే కోలాటం పలువురిని ఆకట్టుకుంది. దివ్యాంగులు సైతం ఈ కొలాటాన్ని చూసి ఆనందించారు. అలాగే పిల్లలకు భోగిపళ్లు పోసారు. పండుగ రోజు దివ్యంగా విధార్థులు ఆనంద డోలికల్లో మునిగిపోయారు. కోలాటం గురువు రెడ్డి ఈశ్వర కుమార్ ను నిర్వాహకులు ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆశాజ్యోతి నిర్వాహకులు లయన్ మరీదు మాధవీ లత, మరీదు వెంకటస్వామి, డాక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువుతోపాటు క్రీడలకూ ప్రాధాన్యమివ్వాలి

- సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట జనవరి 13 (వార్తప్రభ)**పట్టణం శాంతినగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఫిట్ ప్లే వారి బాక్స్ క్రికెట్ ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ, షేర్ మొహమ్మద్ పేట కు చెందిన కార్తీక్, నరేష్, పూర్ణ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ అందరూ సద్వినియోగం చేసుకోవాలని, క్రీడల వల్ల దేహదారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు.

## బాక్స్ క్రికెట్ నెట్స్ ను ప్రారంభించిన నెట్టెం రఘురాం మరియు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జనవరి 13 (వార్తప్రభ)**పట్టణం కోదాడ రోడ్డు విష్ణుప్రియ నగర్ లో షేర్ మొహమ్మద్ పేట గ్రామానికి చెందిన కార్తీక్ నరేష్ పూర్ణ లు ఏర్పాటు చేసిన నూతన బాక్స్ క్రికెట్ నెట్స్ను ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురాం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరామ్ చిన్నబాబు , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారం, నూతన వస్త్రాలు పంపిణీ



**జగ్గయ్యపేట జనవరి 13 (వార్తప్రభ)**కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కర్లపాటి లక్ష్మి స్రవంతి జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు, నిరు పేద మహిళలకు పౌష్టికాహారాన్ని అందజేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్లపాటి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించి చిన్నారులకు నూతన వస్త్రాలను అందచేశామని తెలిపారు . కాగా ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటేశ్వరావు , రుక్మిణి , శ్రేయస్సు సిబ్బంది లక్ష్మీ తిరుపతమ్మ, విజయకుమారి , ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో వైభవంగా సంక్రాంతి సంబరాలు

### ఆకట్టుకున్న బొమ్మల కొలువు, కోలాటాలు, సంప్రదాయ నృత్యాలు





**విజయవాడ పశ్చిమ జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రి పై భోగి పండ్లు కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది.శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపైసోమవారం భోగి సందర్భంగా దేవస్థానం మహామండపం 7 వ అంతస్తు లో పెద్ద రాజగోపురం ఎదురుగా ఉన్న ప్రాంగణం నందు బొమ్మల కొలువు దగ్గరలో విద్యార్థినులచే సంధ్య గొబ్బెమ్మలు ఏర్పాటు చేసి, పూజలు నిర్వర్తించి, గొబ్బి పాటలు పాడి, నృత్యం చేసి చిన్నారులకు విధ్యార్థినులకు భోగి పండ్లు పోయు కార్యక్రమం శాస్త్రోక్తముగా నిర్వహించారు. అనంతరం వీరికి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ , ఆలయ సిబ్బంది, అర్చక సిబ్బంది,కంచి కామకోటి పీఠం వారి సంప్రదాయ పాఠశాల సంప్రదాయ పాఠశాల విద్యార్థినులు, చిన్నారులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన చిలకలు ఎస్సై టి శ్రీరస్తునివాస్ ప్రముఖ న్యాయవాదులు కే నాగేశ్వరరావు.



**జగ్గయ్యపేట జనవరి 13 (వార్తప్రభ)** మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఆవాజ్ మరియు ప్రజానాట్య మండలి సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి ఆటలు యువజనమైత్రికి బాటలు అనే నినాదంతో నిర్వహించే గ్రామస్థాయి ఆటల పోటీల్లో భాగంగా సోమవారం కబాడ్డి ఆటలను చిల్లకల్లు ఎస్ఐటి సూర్య శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాదులు కాసరగడ్డ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇటువంటి క్రీడలు గత 40 సంవత్సరాలుగా నిర్వహించడం అభినందయకమని నేటి యువత కోడిపందాలు, జూదం వంటి వాటి వైపు వెళ్ళకుండా ఉండుటకు ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ నాగమణి, దంతాల వెంకటేశ్వర్లు, కోటా కృష్ణ, షేక్ గౌస్ మియా, ఎస్ ప్రణయ్ తేజ, దంతాల నరేంద్ర, షేక్ బడే మియా, కోటా రవికుమార్, చల్ల శ్రీనివాసరావు, కాకనబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని కోరుతూ భోగిమంటల్లో కరెంట్ బిల్లులు దగ్ధం.



**జగ్గయ్యపేట జనవరి 13 (వార్తప్రభ)** మండలంలోని షేర్ మహమ్మద్ పేట, జగ్గయ్యపేట పట్టణంలో సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెంచిన కరెంటు చార్జీలకు నిరసనగా కరెంట్ బిల్లులు భోగిమంటల్లో వేసి దగ్నం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలి, 16 వేల కోట్ల భారాలు వెనక తీసుకోవాలి, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి, వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అందించాలని,కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికులకు ఎస్సీ ఎస్టీలు కరెంట్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సోమోజు నాగమణి, షేక్ గౌస్ మియా, కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, కోట రవికుమార్, దాసరి నాగేశ్వరరావు, రావెళ్ల శేషు, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బోగి భాగ్యాలతో తులతూగాలి: ఎమ్మెల్యే పంతం నానాజీ

### సందడి చేసిన ఎమ్మెల్యే పంతం నానాజీ దంపతులు



**కాకినాడ రూరల్ జనవరి 13 (వార్తాప్రభ ప్రతినిధి)**కూటమి నాయకుల పాలనలో రాష్ట్రం బోగి భాగ్యాలతో తులతూగాలి ఎమ్మెల్యే పంతం నానాజీ ఆకాంక్షించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం భోగి పండుగ సందర్భంగా కాకినాడ రూరల్ లో బోటు క్లబ్ పార్కులో క్లీన్ అండ్ గ్రీన్ సొసైటీ,వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగే సంక్రాంతి సంబరాలకు ముఖ్య అతిధులుగా కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, సతీ సమేతంగా పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలందరూ బోగ భాగ్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. తనచిన్న నాటి మిత్రులందరిని కలుసు కోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.బోగి సందర్భంగా అర్ధాంగి అరుణతో కలిసి సందడి చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గం ప్రజలకు,అభిమానులకు,జనసైనికులకు సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.



## చింతల సీతారామయ్య చొరవతో చెరువు కాలవ పూడిక తొలగింపు ప్రారంభం......



**పెనుగంచిప్రోలు, జనవరి 13( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు చెరువు కింద కాలవ నీరు సరిగాపోక పోడం వల్ల రైతుల ఇబ్బందులను గ్రహించి చిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య సొంత నిధులతో చెరువు కాలవ ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి పూడిక తీసే పనులను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభింపజేసినారు,ఈ కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ కర్ల వెంకటనారాయణ మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణ మూర్తి చుంచు రమేష్ బాబు, ముండ్లపాటి ప్రభాకర్, నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు,నల్లపునేని కొండ ఉమ్మినేని పుల్లారావు,బాడీశ మెరయ్య,కంభం, చిరంజీవి, గుగులోత్. రమేష్,తదితరులు పాల్గొన్నారు

# వైకాపా కార్యాలయంలో అంగరంగ వైభవంగా భోగి పండుగ వేడుకలు

### భోగిమంటల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ వన్ కాగితలని దహనం



**జగ్గయ్యపేట జనవరి 13 (వార్తప్రభ)**పట్టణం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వైకాపా ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తన్నీరు నాగేశ్వరరావు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంప్రదాయంగా భోగిమంటలతోటి సంక్రాంతి వేడుకలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరుపుకోవడం జరిగింది అని, అన్నీ మతాల పండగలను కూడా నిర్వహించి జాతి సమగ్రత ను పెంచాలని సూచించారు, కుల మతాలకు అతీతంగా సంప్రదాయ వేషధారణ లో పంచె కట్టుకుని, వేషాలతో పల్లెటూరి వాతారణం తో ప్రతిబింబించింది, రైతులు జరుపుకునే ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని, ఈ పండుగ సుఖశాంతులతోటి అందరూ వర్ధిల్లాలని కోరుకుంటూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

**కూటమి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ వన్ ని భోగిమంటల్లో దహనం** అలాగే రాజకీయ దురుద్దేశంతో పేపర్ల మీద పేరు మార్చవచ్చునేమో గానీ పేద ప్రజల గుండెల్లో ఉన్న వైఎస్ జగన్మోహన్రెడ్డి పేరును మాత్రం మార్చలేరని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వర రావు అన్నారు. పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పేదవాని సొంతింటి కల నిజం చేసేందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పాలనలో నవ రత్నాలలో ఒకటిగా రాష్ట్రంలో 17 వేల జగనన్న కాలనీలు ఏర్పాటుచేసి, 33 లక్షల మందికి ఒకేసారి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. ఆ కాలనీలలో అర్బన్ హెల్త్ సెంటర్లు, స్కూళ్లు, రోడ్లు, పార్కులు, వీధిలైట్లు, తాగునీటి సౌకర్యాలు కూడా ఏర్పాటుచేసి ఏకంగా ఊళ్లోనే నిర్మించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం దానిని జీర్ణించుకోలేక ఆ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పించకుండా ఉండటమే కాకుండా, ఇప్పుడు జగనన్న కాలనీల పేర్లు మార్చి పీఎంఏవై ఎన్టీఆర్ నగర్ అని జీవో తీసుకు రావడం బాధాకరమన్నారు. ఇది ఎవరో కన్న బిడ్డకు పేరు పెట్టడంలా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ జీవోను వెంటనే వెనక్కు తీసుకోవాలని, ఇప్పటికైనా జీవోని రద్దు చేయాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, ఎస్టీ సెల్ నాయకులు బద్దు నాయక్, ఎస్సీ సెల్ నాయకులు కన్నమాల శామ్యూల్, బలుసుపాడు సర్పంచ్ సూరిబాబు, మాజీ మార్కెట్ డైరెక్టర్ నరసింహారెడ్డి, మన్నెప్పారావు, బిఎస్ఎన్ఎల్ రామారావు, ఉపేందర్ రెడ్డి, వినోద్ కుమార్, గోగుల వెంకయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష కట్టు - బిరి పెట్టు నిజమేనా



**గన్నవరం,జనవరి 13 (వార్తాప్రభ ప్రతినిధి)**లక్ష కట్టు బిరి పెట్టు అనే నినాదంతో గన్నవరం నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో అనఫిషియల్ గా జూదం కోడిపందాలు బిరులకు పోలీసులు అనుమతులు ఇచ్చారంటూ సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. డబ్బులు ముందు కట్టిన వారికే బిరుల నిర్వహణకు అనుమతి సగం డబ్బులు కట్టిన వారు మిగతా బ్యాలెన్స్ కట్టిన తర్వాతే జూదం కోడిపందాలు శిబిరాలు ప్రారంభించుకోవాలని చెప్పటంతో కొన్ని గ్రామాల్లో మధ్యాహ్నం వరకు జూదం కోడిపందాలు స్టార్ట్ కాలేదని మొత్తం డబ్బులు కట్టిన తర్వాతే పందాలకు అనుమతి లభించినట్లు గుసగుసలు. ముఖ్యంగా సూరంపల్లి లో నిర్వహించిన భారీస్థాయి బిరికి లక్షలు రూపాయలు లో స్టేషన్ లో కట్టినట్లు పలువురు బాహాటంగా చెపుతున్నారు. అందువలనే ఇంత భారీస్థాయిలో లోనబైటా,గుండాటా, పేకాట కోడి పందాలు నిర్వహిస్తున్నా పోలీసులు అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలున్నాయి.ఇటువంటి ఆరోపణలు రాకుండా కవర్ చేసుకునేందుకు బిరులు నిర్వహిస్తున్న గ్రామాల నుండి ముందుగానే కొంతమందిపై బైండోవర్ కేసులు పెట్టగా మరికొన్ని పేర్లు తీసుకుని మూడు రోజులు పందాలు అనంతరం వారిమీద గేమింగ్ యాక్ట్ కేసులు నమోదు చేయనున్నట్లు సమాచారం.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.....



**పెనుగంచిప్రోలు, జనవరి 12( వార్త ప్రభ )** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు లోని తంబరేణి గార్డెన్లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా ఏర్పాటు చేసారు,2000-2001 వ సంవత్సరం లో పదో తరగతి చదివిన విద్యార్థులు వివిధ ప్రాంతాల్లో, పలు రంగాల్లో సెటిలైన పూర్వ విద్యార్థులు ఒకచోట కలుసుకొని తమ ఆత్మీయతను, గొప్పదైనా తమ స్నేహబందాన్ని చాటుకున్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి గతంలో పరమపందించిన తమ ఉపాధ్యాయులకు అలాగే తమ బాల్య మిత్రులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించారు,తదుపరి విద్యార్థులు తమను తాము ఉపాధ్యాయులకు పరిచయం చేసుకుంటూ, పాత మధుర స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకొని ఆనందించారు,ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వారి అనుభవాలతో పాటుగా పూర్వ విద్యార్థులను ప్రోత్సహిస్తూ సందేశాలు అందించారు,అనంతరం విద్యార్థులు తమ గురువులకు మెమంటోలను బహుకరించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో మోసం చేస్తున్న వ్యక్తి అరెస్ట్..



**జవహర్ నగర్, జనవరి,13: (వార్తా ప్రభ)** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రేమ పేరుతో నమ్మించి, మ్యారేజ్ చేసుకున్న తర్వాత మోసం చేస్తున్న వ్యక్తి అరెస్టు అవ్వడం జరిగింది. వివరాలలోకి వెళితే బాలాజీ నగర్ కు చెందిన లీలావతి వయస్సు25 కి, అంబేద్కర్ నగర్ గబ్బిలాల్ పేట్ కు చెందిన లక్ష్మణరావు 34 సంవత్సరాల వయసు ఉన్న రాపిడో ఆటో డ్రైవర్ ల మధ్య 2018 లో పరిచయం ఏర్పడి, ప్రేమగా మారింది. 2021 మెదక్ లో పెళ్లి చేసుకున్నారు. వీరికి 2022లో బాబు జన్మించాడు. లక్ష్మణరావు బాబు జన్మించిన తర్వాత నుండి కనబడకుండా వెళ్ళాడు లీలావతి అతని కోసం వెతకగా,చాలా రోజుల తర్వాత మల్కాజ్గిరి లో ఉన్నట్లుగా సమాచారం అందింది. అక్కడికి వెళ్ళి చూడగా మరొక మహిళ శబరి ని వివాహం చేసుకున్నట్లు తెలిసింది. దీనితో లక్ష్మణరావు చేతిలో మోసపోయినట్లుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా అతనికి 2014 లోనే వారి బంధువుల అమ్మాయి అయినా అనూషను కూడా పెళ్లి చేసుకున్నట్లు తెలిసింది మనస్పర్దాలాతో వారు దూరంగా ఉన్నట్టు తెలిసింది. రెండవ భార్య అయినా లీలావతి తనకు న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.



## గోపికా గీతం

(తిరుప్పావై)

**ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

### ఇరవై ఎనిమిదవ పాశురం:

"కఱవైగళ్ పిన్ శెన్రు క్కానమ్ శేర్ న్దుణ్బోమ్,
అఱివొన్రు మిల్లాద వాయ్ క్కులత్తు ఉన్దన్నై
ప్పిఱవి పె ఱున్దనై పుణ్ణియమ్ నాముడైయోమ్
కు ఱైవొన్రు మిల్లాద గోవిన్దా !ఉన్దన్నోడు
ఉఱవేల్ నమక్కి ఱిక్క వొళియాదు
అఱియాద పిళ్ళైగళోమ్, అన్బినాల్ ఉన్దన్నై
చిఱుపేరళైత్తనవుమ్ శీఱి యరుళాదే
ఇఱైవా నీ తారాయ్ పఱైయేలో రెమ్బావాయ్."

**వివరణ:** శ్రీయదువంశ సంభూతుడవైన ఓ గోవిందా!మేము ఉదయముననే లేచి, తమ స్వామి పాదసేవను ఆశించి,తమ దివ్య పద్మపాదాలను సేవించటమే మా జీవిత లక్ష్యం.తమ పవిత్ర జన్మ మాకు గొప్ప వరప్రాప్తి.

మీరు యాదవ కులంలో పుట్టి,మా కులాన్ని పావనముగా మార్చారు.తమ పశుసంపదను సంరక్షించడానికి మాతో పాటు అడవులలో తిరిగిన రోజులే మా జీవితంలోని మధుర స్మృతులు.

**ఓ గోపాల!** తమ దివ్య రూపం, తమ ప్రేమయుక్తమైన స్వభావం మాపై ఎల్లప్పుడూ ప్రభావం చూపించాయి.

మేము తమను ఎన్నో క్రీడాపూరితమైన పేర్లతో పిలిచినట్లు అయినా,మా భక్తికి, మా ప్రేమకు మీ హృదయం ఎల్లప్పుడూ దయతో స్పందించింది.

**కాని ఓ మాధవ్!** ఈ ధనుర్మాస వ్రతంలో మీ అనుగ్రహం కోసం పిలుపునిచ్చాము.మీరు మాపై కోపం చూపకుండా,మాకు వ్రత ఫలితమును ప్రసాదించి,మా జీవన ప్రయోజనాన్ని నెరవేర్చండి.మేము ఇక్కడ మీకు మాత్రమే పరిపూర్ణంగా సేవ చేయడానికి శరణు చేరుకున్నాము.తమ ఆశీస్సులతో,మేము భవిష్యత్తులో కూడా తమ సేవలోనే కొనసాగాలని ఆశిస్తున్నాము.

**సందేశం:** ఈ పాశురం భగవంతుని పట్ల భక్తి, ప్రేమ, మరియు పూర్తిస్వపరిత్యాగాన్ని వ్యక్తపరుస్తుంది.1. భక్తులు తమ దేవుడిపై నిస్వార్థ ప్రేమతో నడవాలి.2. ఆ భక్తిని ఏ శక్తి కూడా దూరం చేయలేను.3. భగవంతుని అనుగ్రహం ద్వారా జీవితం పరిపూర్ణమవుతుంది.

**భక్తుల పిలుపు:** "ఓ గోవిందా! మాకు ఎప్పటికీ తమతో బంధం విడిపోనిది.మా జీవితమంతా తమకు సేవ చేయడానికి అంకితం."

**ఆండాళ్ తిరువడిగలే శరణం**

రచయిత - వై.ఎస్. యాదవ్,
చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

## తన్నీరు వారి ఇంట అట్టహాసంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం



**జగ్గయ్యపేట జనవరి 13 (వార్తప్రభ)**పట్టణం లో మార్కెట్ యార్డ్ ఎదురుగా విజ్ఞాన్ స్కూల్ నందు ఆదివారం రాత్రి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు సతీమణి సుధారాణి దంపతులు ఆధ్వర్యంలో రామానుజ గోస్ట్ వారి నేతృత్వంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వారి వియ్యంకులు రేపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున రావు వారి సతీమణి శ్రీదేవి దంపతులు, భక్తులు, పట్టణ ప్రముఖులు, పలువురు పాల్గొన్నారు.

## ఈనెల 16న పెనుమల్లి హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమావేశం



**పెడన జనవరి 13 (వార్తాప్రభ ప్రతినిధి)**ఈనెల 16వ తేదీన పెడన మండలం పెనుమల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు బందరు లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సమావేశం కానున్నారు.1986-87 సంవత్సరం లో చదువుకున్న విద్యార్థులు 28 సంవత్సరాల తర్వాత ఇప్పుడు కలవబోతున్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో స్థిరపడిన వీరు ఆరోజు కలవబోతున్నందుకు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సందర్భంగా అప్పటి గురువులను వీరు సత్కరించబోతున్నారు.

## ప్రతి శనివారం అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం

### ఆలయ ట్రస్టీ పసుపులేటి సౌజన్య నాయుడు



**విస్సన్నపేట జనవరి 13 (వార్తాప్రభ ప్రతినిధి)** శ్రీ లక్ష్మీ గణపతి శంకు చక్ర శ్రీ సీతారామ లక్ష్మణ సహిత శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టీ పసుపులేటి సౌజన్య నాయుడు తెలియజేశారు.

# వీరవల్లి గ్రామం లోని వాణీ విద్యా నికేతన్ స్కూల్ 1989- 2019 వరకు పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**హనుమాన్ జంక్షన్,జనవరి 13 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి లోని వాణీ విద్యా నికేతన్ స్కూల్ 1989–2019 వరకు పూర్వ విద్యా ర్థుల సమ్మేళనం ఆనందోత్సాహాల నడుమ నందడిగా జరిగింది. వివిధ ప్రదేశాల్లో ఉద్యోగ, వ్యాపా రాల్లో స్థిరపడిన మిత్రులంతా తిరిగి బాల్యంలో విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలలో కలు సుకుని అలనాటి స్నేహానుభూతులను పంచుకు న్నారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 23 ఏళ్ల తర్వాత పాఠశాలకు చెందిన 1988–99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకు న్నారు. ఏరా., ఓరేయ్.. ఎలా ఉన్నాయ్.. ఏమి చేస్తున్నావ్ అంటూ చిన్ననాటి స్నేహితులు కుశల ప్రశ్నలు వేసుకున్నాడరు. బాల్యంలోని మధురస్మృ తులను నెమరవేసుకున్నారు. పాఠశాలలో చదువుకునేటప్పుడు తరగతి గదిలో చిలిపి చేష్టలు, ఉపాధ్యాయులకు వారు పెట్టిన మారు పేర్లు, తోటి స్నేహితుల పై వేసిన జోకులు గుర్తుచేసు కున్నారు. పరీక్షల్లో కాపీ కొడుతూ అడ్డంగా దొరికి పోవటాలు, ఆయిల్ లేని తలకు అమదాలు, క్షణం ఆలస్యమైతే గుంజీలు, వీపు మీదా నిరంతరం నాట్యం చేసే బెత్తం లాంటి మధు–ర స్మృతులు నెమరువేసుకున్నారు... అనంతరం పూర్వ విద్యార్థులు తమ అనుభవాలు పంచుకున్నారు. పాఠశాల ప్రాంగణమంతా కలియ తిరుగుతూ తీపి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పూర్వ విద్యార్థి ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మోర్ల ఉషారాణి, న్యాయవాది సుధేష్ణ చౌదరి వ్యాఖ్యాతగా వ్యవహరించారు... 1989–2019 వరకు 30 బ్యాచ్ లకు చెందిన పూర్వ విద్యార్థులను ఒకే వేదికపై తీసుకురావడం సామాన్య విషయం కాదని దినికి కష్టపడిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలల్లోకి అడుగుపెటగానే వాణి విద్యానికేతన్ స్కూల్ వేసిన చక్కటి పునాదే తమని వివిధ రంగాల్లో ఉన్నతస్థాయిలో నిలబెట్టాయిని తమ అనుభవాలు పంచుకున్నారు. మరికొంతమది పూర్వ విద్యార్థులు స్కూల్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. అనివార్య కారణాల వల్లన రాలేకపోయిన కొంతమంది పూర్వ విద్యార్థుల ఈ అమూల్యమైన అవకాశాన్ని వదులుకున్నా మని ఒకింత బాధపడిన మనసులో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వీడియోలు షేర్ చేశారు.. అనంతరం ప్రిన్సిపల్ నందిగం రవికుమార్ మాట్లాడుతూ 30 ఏళ్ల నుంచి చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాల్లో స్థిరపడి ఉన్నవారు సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత గ్రామాలకు వస్తారనే ఉద్దేశంతో 30 బ్యాచ్ లకు చెందిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఏర్పాటు చేశామని తెలిపారు. వాణి విద్యా నికేతన్ స్కూల్ లో చదువుకుని ఉన్నత స్థాయి లో స్థిరపడిన వారు తమ తర్వాత బ్యాచ్ విద్యార్థులు చేయూతను ఇవ్వడంతో పాటు గ్రామాభివృద్ధికి పాటుపడాలని ప్రిన్సిపాల్ నందిగం రవికుమార్ తెలిపారు. ఏ రంగంలో స్థిరపడాలో ఆ రంగం నిపుణులు తెలిపారు. చక్కగా సమన్వయంతో పూర్వ విద్యార్థులు అందిరిని ఒక వేదిక పై తీసుకురావడంలో కృషి చేసిన పూర్వ విద్యార్థులు శ్రీధర్,మానికల వెంకటేశ్వరరావు, లంక ఉపేంద్ర, వై .స్నేహకృష్ణ, గేదెల అప్పారావు లను అభినందించారు.. ఈ కార్యక్రమంలో పూ–ర్వ విద్యార్థి ఎంపిటిసి అమృతవల్లి సూర్యనారాయణ, శ్రీనివాసరావు, కోడేబోయిన బాబీ, (చిన్ని) మండాది రవీంద్ర,ఆత్మూరి బాలాజీ, ,కోనేరు కోటేశ్వరరావు, నళీనికాంత్, లంక కిషోర్ మోర్ల ఆంజనేయులు ప్రసంగిస్తూ విద్యారంగంలో శ్రీ నందిగం రవికుమార్ గారు చేస్తున్న కృషిని కొనియాడారు. ఉపాధ్యాయులు రామ సులోచన, పి దుర్గా జ్యోతి, పి శ్రీదేవి, వెంకటేశ్వరరమ్మ మానికల కుమారి, నాగరాజు పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉత్సాహంగా భోగి మంటలు

## జి.కొండూరులో పూర్వ విద్యార్థుల భోగి సంబరాలు




**జి.కొండూరు/మైలవరం,జనవరి 13 (వార్తాప్రభ) :** ఇంటింటా అందరూ ఉత్సాహంగా శనివారం భోగి మంటలు వేసుకున్నారు.భోగి కుండలు, గంగిరెద్దులు, చెరకుగడలతో వేసిన రంగురంగుల ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి.జి.కొండూరు, మైలవరం మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో యువతీ యువకులు భోగిమంటలు వేసి సంబరాలు చేసుకున్నారు. జి.కొండూరు–గడ్డమణుగు ఆర్ అండ్ బి రహదారి పక్కన వై.రాజ్య లక్ష్మీ నివాసగృహం వద్ద 1990–91 పదో తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం తెల్లవారుజామున 4.30 గంటలకు పెద్ద ఎత్తున భోగి మంట వేసి ఉత్సాహంగా భోగి సంబరాలు జరుపుకున్నారు.

# మీడియా కథనాలను కండించిన రాష్ట్ర యూనియన్ నాయకులు..

**మచిలీపట్నం,జనవరి 13 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా విభాగంలోని ఒక ఉన్నతాధికారిని టార్గెట్ చేసి స్వప్రయోజనాల కోసం అసత్యాలు ప్రచారం చేయడం ఏమాత్రం తగదు అని వివిధ యూనియన్ లకు చెందిన రాష్ట్ర నాయకులు అభిప్రాయ పడ్డారు. వ్యక్తుల ప్రయోజనాల కొరకు జిల్లా అధికారులను బలిపసువులను చేయడం వలన జిల్లా అభివృద్ధికే నష్టమని తెలిపారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న ఎస్సి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటి అద్యక్షులు కర్రా సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి మద్దాల కృష్ణ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కోసనం క్రాంతికుమార్, కోండ్రు రాజు, మరియు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అద్యక్షులు జి. శ్యాముల్, ప్రధాన కార్యదర్శి పి. బాబురావు, జ్ఞానసుందరి, సందీప్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్న ఈ మీడియా సమావేశంలో తమ అభిప్రాయాలను ఈ విధంగా వ్యక్తంచేశారు. మోటూరు, ఉయ్యూరు మరియు కంకిపాడు నందు గల వసతి గృహాలు గత 4 సంవత్సరాల క్రితం మూతపడ్డా యని. అట్టి వార్డెన్ లను డైరెక్టర్, సాంఘీక సంక్షేమ శాఖ అమరావతి వారికి అటాచ్ మెంట్ చేయడం తద్వారా వారియొక్క సూచన మే రకు జిల్లా కలెక్టర్ గారి అనుమతితో కృష్ణా జిల్లా సాంఘీక సంక్షేమ కార్యాలయంలో వారి సేవలను వినియోగించు కోవడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతినెలా వారి హాజరును బట్టి అసిస్టెంటు అక్కౌంట్స్ ఆఫీసర్ గారిచే వారికి జీతాలు చేయడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. బీసీ వెల్ఫేర్ లోని క్లాస్ ఫోర్ ఉద్యోగులకు అర్హత లేకపోయిననూ పదోన్నతులు ఇచ్చి పదోన్నతులు ఇచ్చినందుకు లక్షల్లో వసూలు చేశారు అని జిల్లా అధికారిపై మోపిన అభియోగం పూర్తిగా అసంబద్ధం అని అన్నారు. బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ అమరావతి గారి సూచన మేరకు మరియు గవర్నమెంట్ జిఒ నెంబరు 20 ప్రకారం వారి విద్యార్హత, ప్రకారం ప్రమోషన్ లు ఇవ్వడం జరిగినది,



అవినీతి జరిగింది అనడం ప్రచారం చేయడం వాస్తవం కాదు అని అన్నారు. వసతి గృహాలకు వెళ్లి రికార్డులు తెచ్చి 25 వేల రూపాయలను వసూలు చేస్తున్నారు అనే విషయం పూర్తిగా అభూత కల్పన వసతి గృహాలకు ఇన్స్పెక్షన్ కు వెళ్ళుట విధినిర్వహణలో బాగము. ఆ సమయంలో రికార్డులలో ప్రతి రోజూ ఎంట్రీలు సక్రమంగా లేకపోతే అట్టి రికార్డు లను జిల్లా కార్యాలయానికి తీసుకువచ్చి సక్రమంగా ఉన్నాయా? లేదా? అని పరిశీలించడం జిల్లా అధికారి విధినిర్వహణలో భాగం. అలాంటి విషయాలలో డబ్బులు వసూలు చేశారు అని చెప్పడం సత్యదూరం. ఇటీవల జరిగిన వార్డు, గ్రామ సచివాలయం లలో పనిచేసే సిబ్బంది బదిలీలలో అవినీతికి పాల్పడినట్టు చెప్పిన అభియోగం పూర్తిగా అబద్ధము. అట్టి బదిలీలు పూర్తిగా పారదర్శకంగా జరిగాయి అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. 37 మంది హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లకు గ్రేడ్ –II నుండి గ్రేడ్– I కు ప్రమోషన్ లు ఇచ్చేసమ యంలో ఒక్కొక్కరి నుండి లక్ష వసూళ్లు చేశారు అని అభియోగం మోపడం సత్య దూరము. ఈయన హయాంలో ఆ ప్రమోషన్ల ఇవ్వడం జరగలేదు ఎందుకు అనగా సంబందిత అధికారి జనవరి 2023 లో బాధ్యతలు చేపట్టగా 2020 లో జరిగిన పదోన్నతులకు ఈయనకు ఏమి సంబంధం అని ప్రశ్నించారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ను ఏపిసిఓయస్ లో చేర్చేందుకు వారి నుండి పెద్దమె–త్తంలో నగదు వసూలు చేశారు అని అభియోగం మోపారు. ఇది అసత్యం ఎందుకంటే ఇప్పుడున్న అధికారి హయాంలో ఎవరినీ చేర్చలేదు. అందుకు సంబందించిన రాష్ట్ర హై కోర్టు స్టే ఉన్నందున ఎవరినీ ఆప్కాస్ లో చేర్చలేదు. సాంఘీక సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేటర్ గా విధులు నిర్వహించే ఎన్. రాకేష్ అనే వ్యక్తి తన విధులకు గత రెండు నెలలుగా గైర్హాజరు అయినందున అతనిపై క్రమశిక్షణా చర్యలను సిఫార్సు చేయడం జరిగినది. అతను తిరిగి విధులలో జాయిన్ అయ్యి జీతం చేయు సందర్భంలో సరైన రికార్డు ను సమర్పించని కారణంగా అతని జీతం చేయడం ఆలస్యం అయినది. అదేకాకుండా అతని సేవలు ఎస్సీ వర్గీకరణ ఒన్ మాన్ కమిషన్ విజయవాడ వారి కార్యాలయంలో వినియోగించుట జరుగుతుంది. అతన్ని డ్రైవర్ గా పనిచేయమని చెప్పడం అనేది నిజము కాదు. జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుంది. ఈయన వారానికి ఒకసారి మాత్రమే జిల్లా కార్యాలయానికి వస్తారు. జిల్లా ఎస్సీ వెల్ఫేర్ & సాధికారత అధికారి, కృష్ణా జిల్లా వారు సాంఘీక సంక్షేమ శాఖ తో పాటు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ మరియు గన్నవరం స్పెషల్ ఆఫీసర్ గాను మరియు ఎస్సీ ఒన్ మాన్ కమిషన్కు ఓ.యస్.డి గా, ఇతర విధులు నిర్వర్తించుట వలన రెగ్యులర్ గా మచిలీపట్నం లోని జిల్లా కార్యాలయానికి రాలేకపోవుట జరుగు తుంది. ప్రతి ఆఫీస్ ఫైల్ ను ఇ–ఆఫీసు ద్వారా పరిష్కరించబడ తున్నాయి అని యూనియన్ నాయకులు అభిప్రాయ పడ్డారు.

# సిపిఎం ఆధ్వర్యంలో భోగి మంటలలో విద్యుత్ బిల్లు దహనం





**ఆగిరిపల్లి, జనవరి 13 (వార్తాప్రభ) :** ఈ రోజు ఆగిరిపల్లి మండలంలో సి పి ఎం పార్టీ ఆధ్వర్యంలో బోగీ పండుగ సందర్భంగా పెంచిన విద్యుత్ , ట్రూ ఆఫ్ చార్జీలను తగ్గించాలని స్మార్ట్ మీటర్లను బిగించకూడదని అని ఆగిరిపల్లి లో కొండకాలని, ముదిరాజుల నగర్,సుందరయ్య నగర్ మరియు నెక్కలం గొల్లగూడెం లో బోగీ మంటల్లో విద్యుత్ బిల్లులను దహనం చెయ్యటం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చాకిరీ శివ నాగరాజు, సత్తు కోటేశ్వర రావు , ముత్యాల నరేష్ , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు




**హనుమాన్ జంక్షన్,జనవరి 13 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండుగ ను పురస్కరిం చుకొని హనుమాన్ జంక్షన్ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కొనకళ్ళ రాజశేఖర్, మహిళా విభాగం అధ్యక్షురాలు కపిలవాయి భగవతి ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరి కళ్యాణ మంటపం లో సంబరాలు నిర్వహించారు. మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. బాలలకు భోగిపళ్లు పోశారు. గొబ్బెమ్మలు పెట్టారు. ఒకరినొకరు ఆనందాన్ని పంచుకున్నారు. విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి కాళీ వర ప్రసాద్, తూనుగుంట్ల రూపా శంకర్, చలువాది రాజ్య లక్ష్మి, కొనకళ్ళ ధనలక్ష్మీ, చామర్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు మహాసభలు సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాయి

- ప్రపంచస్థాయికి తెలుగు భాష వెలుగులు





**విజయవాడ,జనవరి 13 (వార్తాప్రభ) :** ప్రపంచీకరణతో భాషలు అంతరించిపో తున్న నేటి తరుణంలో గతేడాది డిసెంబర్ 28,29 తేదీల్లో విజయవాడలోని కాకరపర్తి భావన్నారాయణ కళాశాల (కెబిఎన్)లో రెండు రోజులపాటు జరిగిన ఆరో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాయి. ప్రపం చస్థాయిలో తెలుగు భాషకు వెలుగులు అద్దటమే లక్ష్యంగా సాగిన ఈ మహాసభలు అత్యంత వైభవంగా జరిగాయి.దేశ విదేశాల నుంచి , మరీ ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు, తెలుగు భాషాభిమానులు, కవులు, కళాకారులు, రచయితలు, తెలుగు భాషా పరిశోధకులు, శాస్త్రవేత్త లు పెద్దఎత్తున తరలివచ్చారు.తెలుగు భాష, సంస్కృతికి ప్రపంచస్థాయిలో వైభవాన్ని తీసుకురావటం, తెలుగు నేలపైన మాతృభాషల పరిరక్షణ, అభివృద్ధి, ఆధునీకీకరణ లక్ష్యంగా ఈ ఆరో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు ఆద్యంతం ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగాయి.తెలుగు భాషా సంస్కృతులను ప్రపంచానికి చాటి చెప్పాలన్న లక్ష్యంతో కృష్ణాజిల్లా రచయితల సంఘం సహకారంతో ప్రపంచ తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యంలో మహాసభలను నిర్వహించారు. ప్రాంతాలకు అతీతంగా ప్రపంచంలోని ప్రతిభా పాటవాలతో రాణిస్తున్న తెలుగు భాషాభిమానులు, సాహితీ మూర్తుల ందరినీ ఆహ్వానించగా వారంతా హాజరై జయప్రదం చేశారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచందు, ఎస్కేపీవీవీ హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలన అధికారి (ఏవో) డాక్టర్ వి.నారాయణరావు, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు.కవయిత్రులకు ఘన సత్కారంయువగళాల సమ్మేళనంలో, సాహిత్య సదస్సుల్లో శ్రీకాకుళం జిల్లా పాతపట్నం పర్లాకిమిడి సరిహద్దు ప్రాంతం నుంచి వచ్చిన ఉపాధ్యాయురాలు, కవయిత్రి గూనాపు శార్వాణి 'పర్యావరణ పరిరక్షణ' అనే అంశంలో భాగంగా 'శిశిరపు ధాతికి నిలిచిన వసంతం' అనే పై స్వీయ కవితాగానం చేశారు. చిత్తూరు జిల్లాకు చెందిన కరణం విమల పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'రక్షణా సజ్జ' శీర్షికన రాసి వినిపించిన కవిత ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. కాలుష్య కారకాలపై ప్రతిజ్ఞగా కందాళ పద్మావతి 'ప్రకృతి గొంతుక నేనై' శీర్షికతో ఆలపించిన కవిత నీరాజనాలను అందుకుంది. వీరిని డాక్టర్ భట్రాజు (యుఎస్ఏ), డాక్టర్ రాణి భట్రాజు (అమెరికా), డాక్టర్ జి.వి.పూర్ణచంద్, సింహాద్రి జ్యోతిర్మయి తదితరులు ప్రశంసించారు.

# వీరు నాటి పూర్వ విద్యార్థులు నేడు విశ్రాంత ఉద్యోగులుగా అడుగులు



**విస్సన్నపేట,జనవరి 13 (వార్తాప్రభ) :** స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ 1977 సంవత్సరం తుఫాన్ పదవ తరగతి బ్యాచ్ గా పిలవబడే ఆనాటి విద్యార్థినీ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్చి నెలలో పదవీ విరమణ చేయనున్న బ్రేక్ ఇన్స్పెక్టర్ మందలపు వెంకటేశ్వరరావు( చంటిబాబు) రాణి దంపతులకు సన్మానం నిర్వహించారు. ఆనాటి విద్యార్థుల నాటి తరగతి గదిలో జరిగిన ముచ్చట్లను నాటి సంఘటనలు ఒకరికి ఒకరు పెట్టుకున్న నిక్ నేమ్ లు 48 సంవత్సరాల తర్వాత కూడా గుర్తుకు తెచ్చుకొని మరి బిజీ లైఫ్ లో సైతం ప్రేమ ఆప్యాయతలతో సమావేశంలో చర్చించుకోవడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. సహకార సంఘ సీనియర్ విశ్రాంత ఉద్యోగి దానియేలు తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాదెండ్ల సత్యనారాయణ నాగమణి దంపతులు కోట లక్ష్మణ రావు, కోపా ట్రస్టు సభ్యులు వైవి కృష్ణారావు, వడ్లమూడి రాధాకృష్ణ, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# రంగ రంగ వైభవంగా శ్రీ గోదా రంగనాథుల స్వామి వార్ల కళ్యాణం



**విస్సన్నపేట,జనవరి 13 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కలగర రామచంద్రపురం శ్రీ అలివేలుమంగా గోదాసమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలోనూ, నరసాపురం శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయంలో రంగ రంగ వైభవంగా భోగి పండుగ శుభ ఘడియలలో వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం నైనానందకారంగా జరిగింది. చూచిన వారికి చూడముచ్చటగా కనీవిని ఎరుగని రీతిలో కళ్యాణ ఉత్సవ మహోత్సవ వేడుకలను తిరుమల తిరుపతి దేవస్థానంలో జరుగు నమూనాలో ఎంతో శోభాయమానంగా నిర్వహించారు. ధనుర్మాసం నెల రోజుల వ్రతంలో భాగంగా అమ్మ అనుగ్రహించిన తిరుప్పావై ని అనుసంధానించి చివర రోజున స్వామివారి కళ్యాణం తో ముగించి శ్రీ గోదా రంగనాథుల కృపకు పాత్రులు కావటం మనందరకు అత్యంత ఆవశ్యకరమని వేద పండితులు తెలియజేశారు. శ్రీ గోదా రంగనాదుల కళ్యాణ మండపమును తులసి దమనకాది పాత్రలను వివిధ రకాల సుగంధ పరిమళాలు వెదజల్లే పుష్పాల మాలలను కూర్చి వివాహ వేదికపై కూర్చున్న శ్రీ గోదారంగనాధుల విగ్రహ ప్రతిమలకు సమకూర్చి జిలకర బెల్లం మొదలుకొని పాణిగ్రహణము వివాహ గడియలలో వివాహము చేయు కార్యక్రమం తదితరాలన్నీ మనం భోగి పండుగ నాడు భోగ్యముగా జరుపుకొనుచున్నామని శ్రీ గోదారంగనాధుల కళ్యాణము చూచినను వినను చదివినను సర్వకాల సర్వవస్థలందు సకల శుభములు చేకూరుతాయని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదని శ్రీ గోదారంగనాధుల వారి కళ్యాణం నేడు మనం జరుపుకోవడం అందరి పూర్వజన్మ సుకృతం అని వేద పండితులు తెలియజేశారు. కలగర రామచంద్రపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ దేశి రెడ్డి రమా శ్రీనివాసరెడ్డి దంపతులు పలువురు దంపతులతో పాటు విస్సన్నపేట ఆర్యవైశ్య ప్రముఖులు కుక్కడపు చంటిబాబు దంపతులు, లెక్చరర్ కె.వి నాగేశ్వరరావు కుటుంబీకులు పాల్గొనగా నరసాపురం శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయంలో జరిగిన శ్రీ గోదా రంగనాధుల కళ్యాణ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు దంపతులు కొడుకులు కోడళ్ళు పలువురు భక్తులు పాల్గొన్నారు. గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు విశ్రాంత పోస్టుమాస్టర్ గోటేటి సుధాకరరావు కుమారులు సతీ సమేతంగా గోదాదేవి తరుపున ఆడపిల్ల వారుగా ఒకరు శ్రీ రంగనాధుని తరపున మగపెళ్లి వారి తరుపున వేరొక జంట కూర్చోవడం కోసమేరుపుగా చెప్పుకోవచ్చు. శ్రీ గోదా రంగనాథుని స్వామి వారి వివాహ ఉత్సవ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

# వీరరాఘువు లకు నివాళ్లులు అర్పించిన.. వై ఎస్ ఆర్ సిపి నేత వేల్పుల..



**పెనుగంచిప్రోలు, జనవరి 13 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామము లోని పడమర బజారు దళిత వాడలో వై ఎస్ ఆర్ సిపి సానుభూతి పరుడు జొన్నలగడ్డ వీర రాఘవులు ఆదివారం తెల్లవారు జామున గుండెపోటుతో మరణించినారు. విషయం తెలుసు కున్న వై ఎస్ ఆర్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి,నెట్ కాప్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దళిత నేత వేల్పుల, రవికుమార్, వీర రాఘవు లు మృ త దేహం వద్దకుచేరి పూల మాలాలు వేసి నివాళ్లులు అర్పించిన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వీర రాఘవు లు మరణం అత్యంత బాధాకరం. వీరి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నా అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జగం, కాలేశ్వర రావు, జొన్నలగడ్డ, చిన్న గోపాలరావు పాల్గొన్నారు.

# భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు తగుల బెట్టిన కామ్రేడ్స్..



**పెనుగంచిప్రోలు,జనవరి 13 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామం లోపాత సినిమా హల్ సెంటర్ లో అలాగే మండలంలోని అనిగండ్లపాడు గ్రామాల లో భోగి మంటలలో విద్యుత్తు బిల్లులను తగులపెట్టీ సిపియం, పార్టీ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వల్లభ దాసు,గురవయ్య,మండల కమిటీ సభ్యులు ధనమ్మ, ఎన్నికల పాడు గ్రామ పార్టీ కార్యదర్శి రామారావు సిపిఎం సీనియర్ నాయకులు ధారా నాగేశ్వరరావు, సుధాకర్,తురకా.ఏడుకొండలు,తదితరులు పాల్గొన్నారు,



వైయస్సార్సీపి గుడ్లవల్లేరు మండల అధ్యక్షురాలు పడమటి సుజాత భోగి పళ్ళు చిన్నారులకు పోస్తున్న దృశ్యం...
–గుడివాడ,జనవరి 13 (వార్తాప్రభ) :

